Tholi Aksharam.com

# తొలి అక్షరం

మా అక్షరమే మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : పి. సైదులు, సంపుటి : 01 సంచిక : 193 బుధవారం 04-06-2024 పేజీలు : 5



విలేకరులు కావలెను

తొలి అక్షరం తెలుగు దినపత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాదరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు.

సీనియర్లు కు ప్రాధాన్యం- కొత్తవారికి కూడా అవకాశం.

నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.


# లోక్ సభ స్థానాలలో విజేతలు వీరే

హైదరాబాద్: తెలంగాణ లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్-బీజేపీ మధ్య టైట్ ఫైట్ నడిచింది. మొత్తం 17 లోక్‌సభ స్థానాల్లో అనూహ్య ఫలితాలు వచ్చాయి.కాంగ్రెస్- బీజేపీ మధ్య చివరి వరకూ హెూరాహెూరీ నడిచింది.చెరో 8 స్థానాల్లో పోటాపోటీగా ఉన్నాయి. ఇక ఎప్పటిలాగే మజ్లిస్ కంచుకోటను MIM దక్కించుకుంది. తెలంగాణ లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్-బీజేపీ మధ్య టైట్ ఫైట్ నడిచింది. మొత్తం 17 లోక్‌సభ స్థానాల్లో అనూహ్య ఫలితాలు వచ్చాయి.కాంగ్రెస్- బీజేపీ మధ్య చివరి వరకూ హెూరాహెూరీ నడిచింది. చెరో 8 స్థానాల్లో పోటాపోటీగా ఉన్నాయి. ఇక ఎప్పటిలాగే మజ్లిస్ కంచుకోటను MIM దక్కించుకుంది. ఇక్కడ ఆశ్చర్యపోయే విషయం ఏంటంటే.. విపక్ష బీఆర్ఎస్ పార్టీ ఎక్కడా ప్రభావం చూపకపోవడం గులాబీ శ్రేణులను నిరాశలోకి నెట్టేసింది.



**బండి సంజయ్**
పార్టీ : బీజేపీ
నియోజకవర్గం : కరీంనగర్
2.12 లక్షల ఓట్లతో గెలుపు

**కడియం కావ్య**
పార్టీ : కాంగ్రెస్
నియోజకవర్గం : వరంగల్
2.10లక్షల ఓట్లతో గెలుపు





**ధర్మపురి అర్వింద్**
పార్టీ : బీజేపీ
నియోజకవర్గం : నిజామాబాద్
1,22,711తో గెలుపు

**గడ్డం వంశీకృష్ణ**
పార్టీ : కాంగ్రెస్
నియోజకవర్గం : పెద్దపల్లి
1.30లక్షల ఓట్లతో గెలుపు





**డి.కె. అరుణ**
పార్టీ : బీజేపీ
నియోజకవర్గం : మహబూబ్ నగర్
6,844 ఓట్లతో గెలుపు

**మల్లు రవి**
పార్టీ : కాంగ్రెస్
నియోజకవర్గం : నాగర్ కర్నూల్
84,824 ఓట్లతో గెలుపు






**ఈటెల రాజేందర్**
పార్టీ : బీజేపీ
నియోజకవర్గం : మల్కాజ్ గిరి
3,50లక్షల ఓట్లతో గెలుపు

**చామల కిరణ్ కుమార్ రెడ్డి**
పార్టీ : కాంగ్రెస్
నియోజకవర్గం : భువనగిరి
2.20లక్షల ఓట్లతో గెలుపు



తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీ మొత్తం 8 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. అందులో పెద్దపల్లి, జహీరాబాద్, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, భువనగిరి, నల్గొండ, నాగర్‌కర్నూలులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు లీడ్‌లో ఉన్నారు. ఖమ్మం, నల్లగొండ అభ్యర్థులు భారీ మెజార్టీ దిశగా దూసుకెళ్తున్నారు. పార్లమెంట్ స్థానాల ఫలితాలను చూస్తే కాంగ్రెస్‌కు 40.5%, బీజేపీకి 34.5%, బీఆర్ఎస్‌కు 17.4% ఓట్ల శాతం దక్కినట్లు విశ్లేషకులు అంచనా వేశారు.ఇక తెలంగాణలో కాషాయం పార్టీ గతంలో కన్నా మెరుగైన స్థానాల ను సాధించేదిశగా ముందుకెళ్తోంది. 2019లో కేవలం నాలుగు ఎంపీ స్థానాలు గెలుచుకున్న బీజేపీ, ఈసారి 8 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతో ంది. కరీంనగర్, మల్కాజ్‌గిరి బీజేపీ అభ్యర్థులు భారీ మెజార్టీ దిశగా దూసుకెళ్తున్నారు.తెలంగాణ పార్లమెంట్ స్థానాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ డబుల్ డిజిట్ సాధించాలన్న ప్రయత్నాలను.. మోదీ వేవ్‌తో కమలం పార్టీ దెబ్బకొట్టింది. అనూహ్యంగా సీట్ల సంఖ్యను పెంచుకుంది బీజేపీ. గతంలో కేవలం సికింద్రాబాద్‌లో మాత్రమే గెలిచిన బీజేపీ, ఈసారి జంటనగరాలు, రంగారెడ్డిజిల్లాలో పట్టు నిలుపుకుంది.
సికింద్రాబాద్ తోపాటు మల్కాజ్‌గిరి, చేవెళ్ల స్థానాల్లో గెలుపు దిశగా ముందుకెళ్తోంది బీజేపీ.తెలంగాణ లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 8 చోట్ల గెలిచింది. బీజేపీ 8 చోట్ల గెలిచింది. మజ్లిస్ పార్టీ హైదరాబాద్ లోక్ సభ నియోజకవర్గంలో విజయం సాధించింది. మొత్తం 17 లోక్ సభ నియోజకవర్గాలకు గాను బీఆర్ఎస్ ఎక్కడా ప్రభావం చూపలేకపోయింది. ఆదిలాబాద్ నుంచి బీజేపీ అభ్యర్థి గోడం నగేశ్ 78వేల మెజార్టీతో విజయం సాధించారు.నిజామాబాద్ నుంచి బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ 1.13 లక్షల మెజార్టీతో గెలిచారు.కరీంనగర్ నుంచి బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ 2.12 లక్షల మెజార్టీతో గెలిచారు.మహబూబ్ నగర్ నుంచి బీజేపీ అభ్యర్థి డీకే అరుణ 8 వేల పైచిలుకు మెజార్టీతో విజయం సాధించారు.నల్గొండ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి 5.51 లక్షల మెజార్టీతో గెలిచారు.ఖమ్మంలో కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డి 4.56 లక్షల మెజార్టీతో విజయం సాధించారు. వరంగల్‌లో కడియం కావ్య 2.02 లక్షల మెజార్టీతో గెలిచారు. మహబూబాబాద్‌లో కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ 3.24 లక్షల మెజార్టీతో గెలిచారు. జహీరాబాద్‌లో కాంగ్రెస్ అభ్యర్థి సురేశ్ షెట్కార్ 45వేలకు పైచిలుకు మెజార్టీతో విజయం సాధించారు.భువనగిరిలో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి 1.95 లక్షల మెజార్టీతో గెలిచారు.నాగర్ కర్నూలలో కాంగ్రెస్ అభ్యర్థి మల్లు

మిగతా 2లో

## బీజేపీ పైనే కాదు... అనేక సంస్థలతో పోరాటం చేశాం: రాహుల్ గాంధీ


- తాము ఈడీ, సీబీఐ వంటి సంస్థలపై కూడా పోరాటం చేశామన్న రాహుల్ గాంధీ
- మోదీ, అమిత్ షా దర్యాప్తు సంస్థలను తమ ఆధీనంలో ఉంచుకున్నారని ఆరోపణ
- మోదీతో పాటు అదానీ కూడా ఓడిపోయారన్న రాహుల్ గాంధీ



ఢిల్లీ: ఈ లోక్ సభ ఎన్నికల్లో కేవలం బీజేపీ పైనే కాదని అనేక సంస్థలతో పోరాటం చేశామని ఏఐసీసీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు విడుదలైన నేపథ్యంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ఈడీ, సీబీఐ వంటి సంస్థలకు కూడా వ్యతిరేకంగా ఇండియా కూటమి పోరాటం చేసిందన్నారు. ఎందుకంటే ఈ సంస్థలను ప్రధాని మోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా తమ ఆధీనంలో ఉంచుకున్నారని ఆరోపించారు.ఈ ఎన్నికల్లో మోదీతో పాటు అదానీ కూడా ఓడిపోయారన్నారు. దేశానికి మా కూటమి కొత్త విజన్‌ను ఇచ్చిందన్నారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడటం కోసం తాము యుద్ధం చేశామన్నారు. నరేంద్ర మోదీ ముఖ్యమంత్రులను కూడా జైల్లో పెట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు మా పార్టీ అకౌంట్లను కూడా సీజ్ చేశారని ఆరోపించారు. లోక్ సభ ఎన్నికల కోసం కాంగ్రెస్ కార్యకర్తలు అద్భుతంగా పోరాటం చేశారన్నారు. ఈ దేశాన్ని నడిపించడానికి మోదీ, అమిత్ షాలు అవసరం లేదని ఈ ఎన్నికల ద్వారా ప్రజలు చెప్పారని పేర్కొన్నారు.ఉత్తర ప్రదేశ్ ప్రజలు ఇండియా కూటమికి భారీ సీట్లు ఇవ్వడం ద్వారా రాజ్యాంగాన్ని కాపాడారని వ్యాఖ్యానించారు. అమేథీ నుంచి తమ పార్టీ అభ్యర్థి కిశోర్ లాల్ శర్మ గెలవడం హర్షం వ్యక్తం చేశారు.

## వారణాసి నుంచి వరుసగా మూడోసారి గెలిచిన ప్రధాని నరేంద్ర మోదీ

**కాంగ్రెస్ అభ్యర్థి అజయ్ రాయ్‌పై గెలుపు1,52,513 ఓట్ల తేడాతో ఘన విజయం**



వారణాసి: లోక్‌సభ ఎన్నికలు-2024 ఫలితాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి లోక్‌సభ స్థానం నుంచి విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి అజయ్ రాయ్‌పై 1,52,513 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. మోదీకి మొత్తం 6,12,970 ఓట్లు పడ్డాయి. కాంగ్రెస్ అభ్యర్థి అజయ్ రాయ్ ఒకానొక దశలో గట్టి పోటీ ఇచ్చారు. ఇక బీఎస్పీ నుంచి అథర్ జమాల్ పోటీ చేశారు.తాజా గెలుపుతో వారణాసి నుంచి వరుసగా మూడోసారి మోదీ ఎంపీగా గెలిచారు. 2014, 2019 సార్వత్రిక ఎన్నికల్లో కూడా ఆయన గెలిచారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో వారణాసిలో ఎస్‌పీ-బీఎస్‌పీ కూటమి అభ్యర్థిగా నిలిచిన ఎస్‌పీ అభ్యర్థిని షాలినీ యాదవ్‌ను 4,79,505 ఓట్ల తేడాతో ఓడించిన విషయం తెలిసిందే.ఏపీలో బీజేపీ-టీడీపీ-జనసేన కూటమి అద్భుత ఫలితాలు సాధించడం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఎన్డీయే కూటమికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుగులేని విధంగా తీర్పును ఇచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. కూటమి అభ్యర్థులను దీవించిన ఏపీ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని ట్వీట్ చేశారు. “ఈ మహత్తర విజయం నేపథ్యంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, టీడీపీ, జనసేన, ఏపీ బీజేపీ కార్యకర్తలకు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఏపీ సర్వతోముఖాభివృద్ధికి మేం కృషి చేస్తాం. రాబోయే రోజుల్లో ఏపీ మరింత అభివృద్ధి చెందేలా పాటుపడతాం” అని ప్రధాని మోదీ వివరించారు.

## మోడీ రాజీనామా చేయాలి: మమతా బెనర్జీ



న్యూఢిల్లీ: పశ్చిమ బెంగాల్ లో 30 సీట్ల ఆధిక్యం పొందాక పశ్చిమ బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కాలిఘాట్ వద్ద ప్రెస్ మీట్ పెట్టారు. “ ఈ ఫలితా మోడీ అన్ని క్రెడిబిలిటీలను కోల్పోయారని రుజువు చేస్తున్నందున ఆయన వెంటనే రాజీనామా చేయాలి” అన్నారు.ఇప్పటి వరకు టిఎంసికి చెందిన ఐదుగురు అభ్యర్థులు మహువా మోయిత్రా, శతృఘ్న సిన్హా, కీర్తి ఆజాద్, రచనా బెనర్జీ, కళ్యాణ్ బెనర్జీ విజేతలుగా ప్రకటితులయ్యారు. కాంగ్రెస్ అభ్యర్థులు కూడా గణనీయంగానే విజేతలయ్యారు. పశ్చిమ బెంగాల్ లో బిజెపి వెనుకంజలో ఉంది.పశ్చిమ బెంగాల్ పోలింగ్ ఏడు దశలలో జరిగింది. 42 మంది ఎంపీ కోసం ఈ పోలింగ్ జరిగింది.

# కూటమి సునామీ

### 175 సీట్లకు గాను టీడీపీ కూటమి 164 సీట్లు కైవసం

### 8 ఉమ్మడి జిల్లాల్లో ఖాతా తెరవని వైసీపీ

అమరావతి: ఎపిలో కూటమి ప్రభంజనాన్ని సృష్టించింది. టిడిపి, జనసేన, బిజెపి కూటమి మొత్తం 175 స్థానాల్లో టిడిపి 135, జనసేన 21, బిజెపి 8 స్థానాల్లో విజయ దుందుభి మో అధికార వైసిపి ఘోర పరాజయం పాలై ప్రతిపక్ష స్థానాన్ని సైతం కోల్పోయింది. ఈ ఎన్నికల్లో ఆ పార్టీ కేవలం 11 స్థానాలకే పరిమితమైంది. గెలవని నియోజకవర్గాల్లోనూ గెలుపుతో టిడిపి ఈ ఎన్నికల్లో హిస్టరీని క్రియేట్ చేసిం ది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ సాధించని విజయాలను ఈసారి చవి చూసింది. జనం ప్రాంతాలు, మతాలు, కులాలకు అతీతంగా ఒక్కటై సైకిల్ కు జై కొట్టారు. ఎస్‌సి నియోజకవర్గాల్లో సహజంగా తొలి నుంచి కాంగ్రెస్ ఆ తర్వాత వైసిపికి పట్టు ఉంది. అయితే ఇప్పుడు ఆ చరిత్రను టిడిపి తిరగరాసింది. ఒకటంటూ ఏమీ లేదు. అసలు అభ్యర్థులను చూడలేదు. ఒకే ఒక లక్ష్యం. వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా జనం బట న్ నొక్కారని రిజల్ట్ ను చూస్తే అర్థమవుతుంది.

పార్టీ కేంద్ర కార్యాలయానికి వచ్చిన చంద్రబాబు

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయానికి వచ్చారు. దీంతో పార్టీ నేతలు, కార్యకర్తలు ఆయనకు పెద్దయెత్తున స్వాగతం పలికారు. అద్భుతమైన విజయాన్ని అందుకున్న తర్వాత తొలిసారి పార్టీ కార్యాలయానికి వచ్చిన చంద్రబాబుకు



బాణాసంచాను కాల్చి పార్టీ కార్యకర్తలు పెద్దయెత్తున స్వాగతం పలికారు.

**సిఎం పదవికి రాజీనామా చేసిన జగన్**

ఎపి అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపి ఘోర పరాజయం పాలైన నేపథ్యంలో సిఎం పదవికి జగన్ రాజీనామా చేశారు. జగన్ తన రాజీనామా లేఖను మంగళవారం సాయంత్రం ఎపి గవర్నర్ అబ్దుల్ నజీర్ కు పంపించారు. ఎపిలో టిడిపి కూటమి సునామీని సృష్టించడం, కూటమికి 165 సీట్లు రాగా, వైసిపి 10 స్థానాలకే పరిమితమైంది. ఈ నేపథ్యంలో, రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడనుంది. ప్రమాణస్వీకారం, క్యాబినెట్ ఏర్పాటు తదితర అంశాలపై బుధవారం స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

ఎన్నికల ఫలితాల్లో విస్పష్టమైన మెజార్టీ రావడంతో టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌తో భేటీ అయ్యారు. గుంటూ జిల్లా మంగళగిరిలోని జనసేన కార్యాలయానికి వచ్చిన చంద్రబాబుకు పవన్ కల్యాణ్ సాదర స్వాగతం పలికి శాలువాతో సత్కరించా రు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు పరస్పరం అభినందనలు తెలియజేసుకున్నారు. అనంతరం ప్రత్యేకంగా భేటీ అయిన నేతలు ప్రభుత్వ ఏర్పాటు, సిఎం ప్రమాణ స్వీకారానికి సంబంధించిన ఏర్పాట్లపై చర్చించినట్లు సమాచారం.

జూన్ 9న చంద్రబాబు ప్రమాణ స్వీకారం?

అసెంబ్లీ ఎన్నికల్లో బంపర్ మెజార్టీతో టిడిపి అభ్యర్థులు గెలుపు దిశగా దూసుకెళ్తున్నారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు ప్రమాణ స్వీకారం తేదీని పార్టీ నేతలు ఖరారు చేసినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. జూన్ 9న రాజధాని అమరావతి కేంద్రంగా సిఎంగా ప్రమాణం చేస్తారని తెలుస్తోంది.

ఎన్‌డీఏ కూటమిలోని టీడీపీ 135, జనసేన 21, బీజేపీ 8 చోట్ల విజయం

అటు లోక్‌సభలోని 25 స్థానాలకు గాను టీడీపీ కూటమి 21 చోట్ల గెలుపు

ఏపీలో అధికార వైసీపీకి ఊహించని షాక్ తగిలింది. ఎన్నికల ఫలితాల్లో ఆ పార్టీ కనీవిని ఎరగని రీతిలో ఓటమి పాలయింది. టీడీపీ నేతృత్వంలోని కూటమికి ఆంధ్ర ప్రజలు పట్టం కట్టారు. ఎన్‌డీఏ కూటమిలోని టీడీపీ 135, జనసేన 21, బీజేపీ 8 చోట్ల విజయం సాధించాయి. వైసీపీ 11 సీట్లకే పరిమితమైంది.

## ఫీనిక్స్ పక్షి లెక్క తిరిగి పుంజుకుంటాం : కేటీఆర్



హైదరాబాద్: లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. పార్టీ స్థాపించి 24 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానంలో అన్ని రకాల ఎత్తుపల్లాలను చూశామన్నారు. అద్భుతమైన విజయాల తోపాటు అనేక ఎదురు దెబ్బలు, ఎదుర్కొన్నామన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే మాకు అతి పెద్ద గౌరవమన్నారు కేటీఆర్.లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు.

# లోక్ సభ స్థానాలలో విజేతలు వీరే

రవి 85 వేల పైచిలుకు మెజార్టీతో విజయం సాధించారు. పెద్దపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ 1.31 లక్షల మెజార్టీతో గెలిచారు. లీడ్స్ కాంగ్రెస్ 7, బిజెపి 8 బి ఆర్ ఎస్ 1. ఎంఐఎం తెలంగాణలోని 17 లోక్ సభ స్థానాలకు పోస్టల్ బ్యాలెట్స్ లెక్కింపు కొనసాగుతున్నది కాంగ్రెస్ 8, బిజెపి 8, ఎఐఎం 1 ఒక స్థానంలో అధీక్యంలో ఉన్నాయిలోక్ సభ ఎన్నికల ఫలితాల్లో తెలంగాణలోని 17 లోక్ సభ నియోజకవర్గాలకు గాను బీజేపీ 8, కాంగ్రెస్ 7 స్థానాల్లో, మజ్లిస్ , బిఆర్ ఎస్ లు ఒక్కో స్థానంలో ముందంజలో ఉన్నాయి. హైదరాబాద్ లోక్ సభ స్థానం నుంచి మజ్లిస్ పార్టీ అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీ ఆధిక్యంలో నిలిచారు.

**లక్ష ఆధిక్యంలో.. ఆ ముగ్గురు**

తెలంగాణ లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ కొనసాగుతోంది. కాంగ్రెస్, బీజేపీ పార్టీల అభ్యర్థులు పోటాపోటీగా ఆధిక్యం సాధిస్తున్నారు. ముగ్గురు అభ్యర్థులు తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో రౌండ్ రౌండ్ కు ఓట్ల ఆధిక్యత పెరుగుతోంది. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు ఓట్ల ఆధిక్యంతో దూసుకుపోతున్నారు. ముగ్గురు అభ్యర్థులు లక్ష ఓట్లకు పైగా ఆధిక్యంలో ఉన్నారు. తెలంగాణ పార్లమెంటు ఎన్నికల్లో ఇప్పటికే ముగ్గురు అభ్యర్థులు లక్షకు పైగా ఓట్ల ఆధిక్యతలో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు రామసహాయం రఘురామ్ రెడ్డి (ఖమ్మం), కుందూరి రఘువీర్ (నల్గొండ), బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ (మల్కాజిగిరి) కూడా లక్షకు పైగా ఓట్ల ఆధిక్యంలో కొనసాగుతున్నారు. రౌండ్ రౌండుకు పెరుగుతున్న ఓట్ల ఆధిక్యంరఘురామిరెడ్డి 1,48,091 ఓట్ల ఆధిక్యం, కుందూరి రఘువీర్ రెడ్డి 2,12,695 ఓట్ల ఆధిక్యంలో దూసుకుపోతున్నారు. ఖమ్మం, నల్గొండ కాంగ్రెస్ పార్టీకి కంచుకోటలుగా మారాయి. మల్కాజగిరిలో ఈటల 1,05,472 ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. ఆదిలాబాద్ లో గోడం నగేశ్ (బీజేపీ), చేవేళ్లలో విశ్వేశ్వర్ రెడ్డి 33,086 ఓట్లు, కరీంనగర్ లో బండి సంజయ్ 64,406 ఓట్లు, సికింద్రాబాద్ లో జి కిషన్ రెడ్డి 34,076 ఓట్లు, నిజామాబాద్ లో ధర్మపురి అర్వింద్ 17,832 ఓట్లు, మహబూబ్ నగర్ లో డీకే అరుణ 5,652 ఓట్ల ఆధిక్యంలో కొనసాగుతున్నారు. భువనగిరిలో చామల కిరణ్ కుమార్ రెడ్డి 48,622 ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. మహబూబాబాద్ లో కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ 82,286 ఓట్లు కాంగ్రెస్ అభ్యర్థులు నాగర్ కర్నూల్ లో మల్లు రవి 18,655 ఓట్ల ఆధిక్యంలో, పెద్దపల్లిలో గడ్డం వంశీ కృష్ణ 27,283 ఓట్లు, వరంగల్ లో కడియం కావ్య 48,790, జహీరాబాద్ లో సురేశ్ షెట్కార్ మందుంజలో ఉన్నారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలో నువ్వా? నేనా అన్నట్లు బీఆర్ఎస్, బీజేపీల మధ్య పోటాపోటీగా రౌండ్ రౌండుకు ఫలితాలు మారుతున్నాయి. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి (సికింద్రాబాద్), ఈటల రాజేందర్ (మల్కాజిగిరి), గోడం నగేశ్ (ఆదిలాబాద్), బండి సంజయ్ (కరీంనగర్), ధర్మపురి అర్వింద్ (నిజామాబాద్), కొండా విశ్వేశ్వర్ రెడ్డి (చేవెళ్ల), డీకే అరుణ (మహబూబ్ నగర్), భరత్ ప్రసాద్ (నాగర్ కర్నూల్) ఆధిక్యంలో ఉన్నారు. ఖమ్మం లోక్‌సభ స్థానంలో రఘురామిరెడ్డి (కాంగ్రెస్) 55,564 ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. గడ్డం వంశీ కృష్ణ (పెద్దపల్లి), సురేశ్ షెట్కార్ (జహీరాబాద్), చామల కిరణ్ కుమార్ రెడ్డి (భువనగిరి), బలరాం నాయక్ (మహబూబాబాద్), రఘువీర్ రెడ్డి (నల్గొండ), కావ్య కడియం (వరంగల్) కాంగ్రెస్ తరఫున ఆధిక్యంలో కొనసాగుతున్నారు.

హైదరాబాద్‌లో అసదుద్దీన్ ఓవైసీ (ఎంఐఎం) ఆధిక్యం కనబరుస్తున్నారు. భారాస మెదక్ స్థానంలో ఆధిక్యంలో ఉంది. ఆ పార్టీ తరఫున వెంకట్రామిరెడ్డి బరిలో ఉన్నారు.

రీంనగర్ లోక్‌సభ స్థానంలో బీజేపీ అభ్యర్థి బండి సంజయ్, మల్కాజ్‌గిరిలో బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ఆధిక్యం.. మల్కాజిగిరి పార్లమెంట్: కౌంటింగ్ ప్రారంభం ఈటలకు 18,546 ఫస్ట్ రౌండ్ లో లీడ్‌మొదటి రౌండ్లో వరంగల్ బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్ 242 ఆధిక్యంతెలంగాణలో బీజేపీ కీలక నేతలు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఈటల రాజేందర్, ధర్మపురి అర్వింద్, డీకే అరుణ తదితరులు ముందంజలో ఉన్నారు.

చేవెళ్ల పార్లమెంట్ ఓటింగ్ కౌంటింగ్ అప్డేట్స్ 1%ర్, =శీబఅం% ముగిసే సమయానికి..! అభ్యర్థులకు వచ్చిన మొత్తం ఓట్లు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జ్ఞానేశ్వర్:- 818 , బీజేపీ పార్టీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి:- 3773 , కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి:- 3214 ముందంజలో బీజేపీ పార్టీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి559 ఆధిక్యం వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం లో కాంగ్రెస్ ఆధిక్యం .. మొదటి రౌండ్ పూర్తి అయ్యేసరికి కాంగ్రెస్ అభ్యర్థి కడియం కవ్య 8404ఓట్ల ఆధిక్యం నల్లగొండ లోక్ సభ తొలి రౌండ్. మొత్తం ఓట్లు : 64862. కాంగ్రెస్ : 37984. బిఆరెస్ : 11796. బీజేపీ : 10970.

కాంగ్రెస్ అధిక్యం : 26188.

మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం లో పోస్టల్ , హోమ్ ఓటింగ్ లో కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ 1907 ఓట్లు ఆధిక్యం. కాంగ్రెస్ అభ్యర్థులు నల్గొండ నుంచి రఘువీర్ రెడ్డి, ఖమ్మం నుంచి రఘురామిరెడ్డి, మహబూబాబాద్ నుంచి బలరాం నాయక్ ఆధిక్యంలో ఉన్నారు. పెద్దపల్లి, జహీరాబాద్, మెదక్, నాగర్ కర్నూలు, భువనగిరి నియోజకవర్గాలలోను కాంగ్రెస్ ముందంజలో ఉన్నప్పటికీ పోటాపోటీ కనిపిస్తోంది.

బీజేపీ అభ్యర్థులు వరంగల్ నుంచి ఆరూరి రమేశ్, సికింద్రాబాద్ నుంచి కిషన్ రెడ్డి, మల్కాజ్‌గిరి నుంచి ఈటల రాజేందర్, ఆదిలాబాద్ నుంచి గోడం నగేశ్, కరీంనగర్ నుంచి బండి సంజయ్, నిజామాబాద్ నుంచి ధర్మపురి అరవింద్, చేవెళ్ల నుంచి కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మహబూబ్ నగర్ నుంచి డీకే అరుణ ముందంజలో ఉన్నారు. మల్కాజిగిరి: ఈటల రాజేందర్ బీజేపీ 05,472 ఆధిక్యం

మెదక్: రఘునందన్ రావు (బీజేపీ) 1731 ఆధిక్యం

నాగర్ కర్నూల్: మల్లు రవి (కాంగ్రెస్) 18,655

నల్గొండ: కుందురు రఘువీర్ రెడ్డి (కాంగ్రెస్) (1,42,695)

నిజామాబాద్: ధర్మపురి అర్వింద్ (బీజేపీ) 17,832 ఆధిక్యం

పెద్దపల్లి: గడ్డం వంశీ కృష్ణ (కాంగ్రెస్) 27, 283 ఓట్ల ఆధిక్యం

సికింద్రాబాద్: జి కిషన్ రెడ్డి (బీజేపీ) 34,076 ఓట్ల ఆధిక్యం

వరంగల్: కడియం కావ్య (కాంగ్రెస్) 48,790 ఓట్ల ఆధిక్యం

జహీరాబాద్: సురేశ్ షెట్కార్ (కాంగ్రెస్) 12,368 ఓట్ల ఆధిక్యం

ఆదిలాబాద్: గోడం నగేశ్ (బీజేపీ) 38,283 ఆధిక్యం

భువనగిరి: చామల కిరణ్ కుమార్ రెడ్డి (కాంగ్రెస్) 48,622 ఓట్ల ఆధిక్యం

చేవెళ్ల: కొండా విశ్వేశ్వర్ రెడ్డి (బీజేపీ) 33,086 ఆధిక్యం

హైదరాబాద్: అసదుద్దీన్ ఓవైసీ (ఎంఐఎం) 33,009 ఓట్ల ఆధిక్యం

కరీంనగర్: బండి సంజయ్ (బీజేపీ) 64,408 ఆధిక్యం

ఖమ్మం: రామసహాయం రఘురామ్ రెడ్డి (కాంగ్రెస్) 1,48,091 ఆధిక్యం

మహబూబాబాద్: బలరాం నాయక్ (కాంగ్రెస్) 82,286 ఆధిక్యం

మహబూబ్ నగర్: డీకే అరుణ (బీజేపీ) 5,652 ఆధిక్యం భారీ విజయం దిశగా నల్గొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి

# ఫీనిక్స్ పక్షి లెక్క తిరిగి పుంజుకుంటాం : కేటీఆర్

అద్భుతమైన మెజార్టీలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నామని కేటీఆర్ గుర్తు చేశారు. 2014లో 63 సీట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే, 2018లో 88 అసెంబ్లీ స్థానాలతో రెండవసారి ప్రభుత్వాన్ని విజయవంతంగా ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతం శాసనసభలో 39 సీట్లతో ప్రధాన ప్రతిపక్షంగా కొనసాగుతున్నాం. ప్రజా పక్షాన పోరాడేందుకు అవకాశమిచ్చారన్నారు. ప్రభుత్వ తప్పులను ఎత్తిచూపుతామన్నారు కేటీఆర్. ఈరోజు వచ్చిన లోక్‌సభ ఎన్నికల ఫలితాలు కచ్చితంగా నిరాశను కలిగించాయన్నారు. అయినా ఎప్పటిలాగే మరింత కష్టపడి ఉన్నత శిఖరాలకు చేరుకుంటామన్న విశ్వాసం ఉందని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఫీనిక్స్ పక్షి లెక్క తిరిగి పుంజుకుంటామన్నారు. కాగా, తెలంగాణలో ఊహించని పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఉద్యమ పార్టీగా చెప్పుకునే బీఆర్ఎస్ పార్టీ క్రమంగా తమ పట్టును రాష్ట్రంలో కోల్పోతోంది. గత ఎన్నికల్లో బీజేపీ 4 స్థానాలకే పరిమితిమవ్వగా.. ఈ ఎన్నికల్లో ఆ సంఖ్యను డబల్ చేసుకునేలా కనిపిస్తోంది. తాజా ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య గట్టి పోటీ నెలకొంది. రాష్ట్రంలోని మొత్తం 17 లోక్‌సభ స్థానాల్లో బీజేపీకి 8, కాంగ్రెస్ పార్టీకి 8, ఎంఐఎంకు 1 సీటు రానున్నట్లు ఇప్పటివరకు వచ్చిన ఫలితాల బట్టి అర్థం అవుతోంది. బీఆర్ఎస్ రాష్ట్రంలో ఖాతానే తెరవలేదు. మెదక్‌లో బీఆర్ఎస్ రెండో స్థానానికే పరిమితమైంది.

# యుపిలో చెల్లని బిజెపి





ఢిల్లీ: రామ మందిర నిర్మాణ ప్రతిష్ట ఈసారి లోక్‌సభ ఎన్నికలలో బిజెపికి ఏ కోశానా కలిసిరాలేదు. ప్రత్యేకించి రాముడి జన్మస్థలం అయిన అయోధ్యలో కానీ మొత్తం మీద ఉత్తరప్రదేశ్‌లో కానీ రామాలయ పునః ప్రతిష్ట బిజెపికి ఏ విధంగా కూడా కలిసిరాని విషయం అయింది. ఏడాది ఆరంభంలోనే అట్టహాసంగా రామాలయ ఉత్సవం జరగడం తరువాత వచ్చిన లోక్‌సభ ఎన్నికలలో బిజెపి ప్రత్యేకించి రామాలయం గురించి ప్రస్తావించుకునేందుకు పెద్దగా ఏమీ లేకపోవడం వంటి పరిణామాలతో పాటు ఉత్తరప్రదేశ్‌లో యోగి ఆదిత్యానాథ్ బుల్‌డోజర్ దూకుడు వైఖరి, ఈ క్రమంలో బాధితులైన పలువర్గాలకు ఎస్‌పి ప్రత్యామ్నాయం, కాపాడే దిక్కు అని ఓ ప్రచారం జరగడం కూడా బిజెపికి యుపిలోనే కాకుండా జాతీయ స్థాయిలో మెజార్టీ సన్నగిల్లడానికి దారితీసిందని విశ్లేషకులు తెలిపారు. అయోధ్య రామాలయం నెలకొని ఉన్న ఫైజాబాద్ లోక్‌సభ స్థానంలో కూడా బిజెపి ఓటమి, ఇక్కడ సమాజ్‌వాది పార్టీకి చెందిన అవదేష్ ప్రసాద్ గెలుపొందడం వంటి పరిణామం కీలకం అయింది. ఈ స్థానంలో హ్యాట్రిక్ సాధించాలని బిజెపి యత్నించింది. హిందూ సాంస్కృతిక వైభవాన్ని తాము అయోధ్య సంకేతంగా చాటి చెప్పామని బిజెపి తమ ఎన్నికల ప్రచార సభలలో తెలిపింది. ప్రధాని మోడీ ఇటీవలి కాలంలో పలుసార్లు అయోధ్యకు వచ్చి వెళ్లారు. ఈసారి ఎన్నికలలో యుపిలో పెద్ద ఎత్తున బిజెపి ప్రభంజనానికి అయోధ్యలో రామ మందిర నిర్మాణం కీలకం అవుతుందని మోడీ, అమిత్ షా ఇతర పార్టీ విశ్లేషకులు నమ్మారు. హిందూ ఓట్ల సమీకరణతో అతి ఎక్కువ సీట్ల యుపిలో సత్తాచాటుకుంటామనే విశ్వాసం అతిశయించిందని ఫలితాలతో స్పష్టం అయింది. మరో వైపు యుపి పొరుగున పంజాబ్‌లో రైతుల ఆందోళన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈ ఉద్యమాన్ని నిరంతరం సాగనిచ్చేలా చేసి, వారి డిమాండ్ల పట్ల చిన్నచూపు చూసిందనే ఆవేశం ప్రత్యేకించి పశ్చిమ యుపిలోని రైతాంగంలో చాలాకాలంగా రగులుకుందని, దేశ రాజధానిలో జరిగిన రైతుల ధర్నాకు యుపి నుంచి రైతులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లడం, వారికి సంఘీభావం తెలియచేయడం వంటి పరిణామాలు కీలకమైనవని భావిస్తున్నారు. అన్నింటికి మించి ఈసారి యుపికే లడ్కే అనే నినాదం అఖిలేష్, రాహుల్ గాంధీల గురించి బలీయంగా దూసుకువెళ్లింది. యుపివాలాల నినాదం ప్రత్యేకించి అట్టడుగు గ్రామీణ ప్రాంతాలకు బలీయంగా విస్తరించుకుందని, యుపిలోని అసలు సిసలు గ్రామీణ ప్రజలను , తండాలను బాగా తాకిందని, ఈ క్రమంలోనే బిజెపి ఈసారి బిజెపికి దూరం అవుతూ వచ్చిందని, అట్టహాసాల నడుమ తంతుల నేపథ్యంలో అట్టడుగు స్థాయి ప్రజా స్పందనను స్థానిక లేదా కేంద్రీయ బిజెపి నాయకత్వం పసికట్టలేదని, పసికట్టినా పట్టించుకోలేదని ఇప్పటి ఫలితాలతో స్పష్టం అయింది.

# దెబ్బ మీద దెబ్బ.. పార్లమెంటులో ప్రాతినిధ్యం కోల్పోయిన బీఆర్ఎస్



**హైదరాబాద్:** ఓడలు బండ్లవుతాయి.. బండ్లు ఓడలవుతాయనే సామెత సమకాలీన రాజకీయాల్లో భారత రాష్ట్ర సమితికి సరిగ్గా సరిపోతుందని చెప్పాలి. పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత తొలి పార్లమెంట్ ఎన్నికలకు కేసీఆర్ కుటుంబం దూరంగా ఉండటం బీఆర్ఎస్‌ను ఊహించని దెబ్బ కొట్టింది. లోక్‌సభలో ప్రాతినిధ్యం లేకుండా పోవడం మరో దెబ్బ. 2014 నుంచి 2023 నవంబర్ వరకు దాదాపు పదేళ్లు తెలంగాణ..

ఓడలు బండ్లవుతాయి.. బండ్లు ఓడలవుతాయనే సామెత సమకాలీన రాజకీయాల్లో భారత రాష్ట్ర సమితికి సరిగ్గా సరిపోతుందని చెప్పాలి. పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత తొలి పార్లమెంట్ ఎన్నికలకు కేసీఆర్ కుటుంబం దూరంగా ఉండటం బీఆర్ఎస్‌ను ఊహించని దెబ్బ కొట్టింది. లోక్‌సభలో ప్రాతినిధ్యం లేకుండా పోవడం మరో దెబ్బ. 2014 నుంచి 2023 నవంబర్ వరకు దాదాపు పదేళ్లు తెలంగాణ అధికార పార్టీగా చక్రం తిప్పిన బీఆర్ఎస్‌కు మొన్నటి అసెంబ్లీ ఎన్నికలు చేదు ఫలితాన్ని అందించాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత గెలిచిన ఎమ్మెల్యేలు ఒక్కొక్కరూ పార్టీని వీడటం బీఆర్ఎస్‌ను మరింత దెబ్బకొట్టింది. ఇప్పుడు మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఖాతా తెరవలేకపోవడం ఊహించని పరిణామమే. పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత బీఆర్ఎస్‌కు లోక్‌సభలో ప్రాతినిధ్యం లేకపోవడం ఇదే మొదటిసారి. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తొలిసారి కేసీఆర్ కుటుంబం నుంచి ఎవరూ లోక్‌సభ బరిలో నిలబడలేదు. పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత 2004లో జరిగిన ఎన్నికల్లో కరీంనగర్ నుంచి కేసీఆర్ ఎంపీగా గెలిచారు. అప్పటి యూపీఏ సర్కారులో ఆయన మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 2006, 2008లో జరిగిన కరీంనగర్ పార్లమెంట్ ఉపఎన్నికలో ఆయన విజయం సాధించారు. 2009లో ఆయన మహబూబ్‌నగర్ నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘనవిజయం సాధించడంతో కేసీఆర్ సీఎం అయ్యారు. ఆ ఎన్నికల్లో నిజామాబాద్ నుంచి కేసీఆర్ కుమార్తె కవిత ఎంపీగా ఎన్నికయ్యారు. 2019 ఎన్నికల్లో ఆమె బీజేపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ చేతిలో ఓటమిపాలయ్యారు. ఈ ఎన్నికల్లో ఆమె పోటీ చేయలేదు. అలాగే కేసీఆర్ కుటుంబం నుంచి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఎవరూ పోటీ చేయలేదు. వాస్తవానికి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీలు చాలా మంది విముఖత చూపారు. టికెట్ ప్రకటించిన తర్వాత చాలా మంది పార్టీ ఫిరాయించారు. ఐదు నెలల కాంగ్రెస్ పాలనకు, తమ పదేళ్ల పాలనకు తేడా చూసి పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేయాలని కేసీఆర్ కేటీఆర్, బీఆర్ఎస్ ముఖ్యనాయకులు విస్తృతంగా ప్రచారం చేసినా ప్రజలు ఆదరించలేదు. పోటీచేసిన స్థానాల్లో మహబూబాబాద్, ఖమ్మంలో మాత్రమే బీఆర్ఎస్ అభ్యర్థులు రెండో స్థానంలో నిలిచారు. హైదరాబాద్‌లో లోక్‌సభ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాలుగో స్థానానికి పరిమితమైంది. మిగిలిన 14 నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ మూడో స్థానంలోలో నిలిచింది. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో పోలైన ఓట్లలో బీఆర్ఎస్ కేవలం 16.69 శాతం ఓట్లు మాత్రమే రాబట్టగలిగింది. సంఖ్యాపరంగా ఇది పెద్దగానే కనిపిస్తున్నా అవి సీట్ల రూపంలోకి మారలేదు. ఓట్లపరంగా చూస్తే ఇది కేవలం 36 లక్షల 19 వేల 626 మాత్రమే.

## నల్గొండలో కాంగ్రెస్ సునామీ.. ఎంపీగా రఘువీర్ రెడ్డి రికార్డు మెజారిటీ..!

**హైదరాబాద్:** తెలుగు రాష్ట్రాల పార్లమెంట్ ఎన్నికల చరిత్రలో నల్గొండ ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ప్రభంజనం సృష్టించారు. రాజకీయ దిగ్గజం కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి కొడుకుగా ఎన్నికల బరిలోకి దిగిన రఘువీర్ రెడ్డి అఖండ విజయాన్ని సాధించారు. బీజేపీ అభ్యర్థి సైదిరెడ్డిపై ఏకంగా 5.59 లక్షల మెజార్టీతో గెలుపు బావుటా ఎగరేసి.. రికార్డు సృష్టించారు. తెలంగాణ చరిత్రలో ఇదే అత్యధిక మెజార్టీ ఖావటం విశేషం. తెలుగు రాష్ట్రాల పార్లమెంట్ ఎన్నికల చరిత్రలో నల్గొండ ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ప్రభంజనం సృష్టించారు. రాజకీయ దిగ్గజం కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి కొడుకుగా ఎన్నికల బరిలోకి దిగిన రఘువీర్ రెడ్డి అఖండ విజయాన్ని సాధించారు. బీజేపీ అభ్యర్థి సైదిరెడ్డిపై ఏకంగా 5.59 లక్షల మెజార్టీతో గెలుపు బావుటా ఎగరేసి.. రికార్డు సృష్టించారు. తెలంగాణ చరిత్రలో ఇదే అత్యధిక మెజార్టీ ఖావటం విశేషం. నల్లగొండ అంటే కాంగ్రెస్ కంచుకోటగా పార్లమెంట్ ఎన్నికల ఫలితాలతో మరోసారి రుజువైంది. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా కుందూరు రఘువీర్ రెడ్డి, బీజేపీ అభ్యర్థిగా సైదిరెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థిగా కంచర్ల కృష్ణారెడ్డి పోటీ పడ్డారు. పార్లమెంటు ఎన్నికల ఫలితాల్లో రఘువీర్ రెడ్డి ఏకపక్షంగా దూసుకుపోయారు. గతంలో.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక మెజార్టీ సాధించిన పార్లమెంటు సభ్యుడు పీవీ నర్సింహారావు రికార్డు ఉంది. ఇప్పటి వరకు దేశంలో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన ఎంపీల్లో మూడో వ్యక్తి కూడా ఆయనే. 1991లో కర్నూలు జిల్లాలోని నంద్యాల లోక్‌సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో పీవీ 5.8 లక్షల పైచిలుకు ఓట్ల ఆధిక్యంతో బీజేపీ అభ్యర్థి బంగారు లక్ష్మణ్‌పై గెలుపొందారు. కాగా.. 2011లో కాంగ్రెస్ నుంచి కడప ఎంపీగా పోటీ చేసిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 5.43 లక్షల మెజార్టీ సాధించగా.. ఇపుడు ఆయన రికార్డును రఘువీర్ రెడ్డి బ్రేక్ చేశారు. ప్రస్తుత సమాచారం ప్రకారం దేశంలో రికార్డు మెజారిటీ సాధించిన ఆరో ఎంపీగా రఘువీర్ రెడ్డి ఉన్నారు. నల్గొండ జిల్లా గతంలో ద్విసభ్య నియోజవర్గంగానే ఉండేది. ఇక్కడ రావినారాయణ రెడ్డితో పాటు పోటీ చేసిన, సుకం అచ్చాలు విజయం సాధించారు. ఇద్దరూ పీడీఎఫ్ అభ్యర్థులే. 1952 మార్చి 27 పోలింగ్ జరిగింది. రావి నారాయణ రెడ్డికి 3,09,162 ఓట్లు పోలవ్వగా, సమీప ప్రత్యర్థి పీ.భాస్కర్ రావుపై 2,22,280 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

అదే ఎన్నికల్లో ఉత్తర్‌ప్రదేశ్‌లోని అలహాబాద్ కమ్‌జౌన్‌పూర్(పశ్చిమ) ద్విసభ్య నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూకు 2,33,571 ఓట్లు పోలయ్యాయి. అయితే తొలి లోక్‌సభ ఎన్నికల్లో దేశంలోనే అత్యధిక ఓట్లు పొందిన ఎంపీతో పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించాలని అప్పట్లో నిర్ణయించారు. దాంతో, నెహ్రూ కంటే అధిక ఓట్లు సాధించిన రావి నారాయణరెడ్డి చేతుల మీదుగా ఢిల్లీలోని పార్లమెంట్ భవనం ప్రారంభమైంది. నల్లగొండ పార్లమెంట్ నియోజక వర్గం విషయానికి వస్తే,, ఇప్పటివరకు జరిగిన ఎన్నికల్లో అత్యధిక సార్లు కాంగ్రెస్ అభ్యర్థులే గెలుపొందారు. సిట్టింగ్ ఎంపీ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ రఘువీర్ రెడ్డి గెలుపుతో మరోసారి కైవసం చేసుకుంది. బీఆర్ఎస్ నల్గొండలో ఇప్పటి వరకు 2014, 2019 ఎన్నికల్లో పోటీ చేసిన బోణి చేయలేకపోయింది. 2014 ఎన్నికల్లో మూడో స్థానంలో నిలిచిన బీఆర్ఎస్ 2019 లో మాత్రం రెండో స్థానానికి చేరుకుంది. ఈ సారి కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి రికార్డు మెజారిటీ సాధించడంతో బిజెపి, బీఆరేస్ లు డిపాజిట్ లను కూడా దక్కించుకోలేక పోయాయి. నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి విజయాల రికార్డ్ ఉంది. 2019 లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి నియోజక వర్గంలో ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో కేవలం ఒక్క చోట మాత్రమే కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉన్నారు. అయినా పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి విజయం సాధించారు. ఇదే పరిస్థితి ఈసారి భిన్నంగా పునరావృతమైంది. ఈ పార్లమెంట్ సెగ్మెంట్ లో సూర్యాపేటలో మినహా.. మిగిలిన ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నారు. నల్గొండ పార్లమెంటు పోరులో వార్ వన్ సైడ్ లా ఉంటుందని తొలి నుంచి ఆ పార్టీ నేతలు చెబుతూ వచ్చారు. ముఖ్యంగా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు మెజారిటీ కోసం పోటీ పడుతున్నామని ఎన్నికల సమయంలో పలు సార్లు చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతిపక్ష బీఆర్ఎస్ ఏమాత్రం పోటీ నివ్వలేకపోయింది. నల్గొండ పార్లమెంటు నియోజక వర్గంలో వామపక్షాల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ సూపర్ విక్టరీ కొట్టేసింది.

%ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ లో కోమటిరెడ్డి బ్రదర్స్ గా వెంకటరెడ్డి, రాజగోపాల్ రెడ్డి పేరుంది. నల్లగొండ ఎంపీగా రఘువీర్ రెడ్డి ఎన్నికతో జిల్లా కాంగ్రెస్ లో మరో బ్రదర్స్ వచ్చినట్లయింది. జనారెడ్డి చిన్న కుమారుడు కుందూరు జయవీర్ రెడ్డి కూడా 2023 శాసనసభ ఎన్నికల్లో నాగార్జునసాగర్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. తండ్రి కుందూరు జానారెడ్డి అడుగుజాడల్లో రాజకీయాల్లోకి ఎమ్మెల్యేగా జయవీర్., ఎంపీగా రఘువీర్ రెడ్డిలు గెలుపొందారు. దీంతో ఈ బ్రదర్స్ జిల్లా కాంగ్రెస్ రాజకీయాల్లో కుందూరు బ్రదర్స్ గా అడుగుపెట్టబోతున్నారు.

## హసన్‌లో ప్రజ్వల్ రేవణ్ణ ఘోర పరాజయం

**ఢిల్లీ:** మహిళలపై లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటూ అరెస్టయిన ప్రజ్వల్ రేవణ్ణ హసన్ లోక్‌సభ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రేయాస్ పటేల్ చేతిలో ఓటమిపాలయ్యారు. హసన్ లోక్‌సభ స్థానం నుంచి జెడియు అభ్యర్థిగా పోటీ చేసిన ప్రజ్వల్ రేవణ్ణ 40,000 ఓట్ల తేడాతో ఓడిపోయారు. 25 ఏళ్ల తర్వాత కాంగ్రెస్ హసన్ లోక్‌సభ స్థానాన్ని చేజిక్కించుకోగలిగింది. గత ఏడాది జరిగిన కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజ్వల్ తండ్రి, మాజీ ప్రధాని హెచ్‌డి దేవెగౌడ కుమారుడు హెచ్‌డి రేవణ్ణ చేతిలో హొలినర్సీపూర్ స్థానంలో శ్రేయాస్ పటేల్ ఓటమి పాలయ్యారు. ఇప్పుడు హసన్ లోక్‌సభ స్థానంలో సిట్టింగ్ ఎంపి ప్రజ్వల్‌ను ఆయన ఓడించారు. ఏప్రిల్ 26న పోలింగ్‌కు కొద్ది రోజుల ముందు ప్రజ్వల్‌కు చెందిన శృంగార వీడియోలు హసన్ నియోజకవర్గవ్యాప్తంగా విస్తృతంగా సర్కులేట్ అయ్యాయి. ప్రజ్వల్ ఓటమికి ఇది కూడా ఒక కారణంగా చెప్పవచ్చు. ప్రజ్వల్‌కు వ్యతిరేకంగా బిజెపికి చెందిన ఒక వర్గం పనిచేయడం కూడా పటేల్ విజయానికి కారణంగా తెలుస్తోంది. హసన్‌లో ఇద్దరు ప్రముఖ రాజకీయ నాయకుల మనవళ్ల మధ్య భీకర పోరాగా హసన్ ఎన్నికను అభివర్ణించవచ్చు. హసన్ తాత హెచ్‌డి వేవెగౌడను శ్రేయాస్ పటేల్ తాత జి పుట్టస్వామి గతంలో హసన్ ఎంపి ఎన్నికల్లో ఓడించారు..

## మండిలో కంగనా రనౌత్ విజయం

**హిమాచల్ ప్రదేశ్:** బాలీవుడ్ నటి కంగనా రనౌత్ రాజకీయ అరంగేట్రంలోనే జయ కేతనం ఎగురవేశారు. హిమాచల్ ప్రదేశ్‌లోని మండి పార్లమెంటరీ నియోజకవర్గంలో బిజెపి తరఫున పోటీ చేసిన కంగన తన సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి విక్రమాదిత్య సింగ్‌పై 72008 వోట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. లోక్‌సభ ఎన్నికల ఏడవ దశలో భాగంగా మండిలో ఈ నెల 1న పోలింగ్ జరిగింది. కంగన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, 'మేము ఈ ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోడీ పేరుపై పోరాడాం. ఆయన విశ్వసనీయత, హామీ, ప్రజల్లో ఆయనపై ఉన్న విశ్వాసం ఫలితంగానే మేము మూడవ సారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నాం' అని చెప్పారు. మరొక వైపు హిమాచల్ ప్రదేశ్‌లోని హమీర్‌పూర్ నియోజకవర్గం నుంచి బిజెపి అభ్యర్థి అనురాగ్ ఠాకూర్ కూడా విజయం సాధించారు.

# తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది.

ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ.



పి.సైదులు

ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

### పేదింటి నవ వధువులకు బంగారు పుస్తె ఉచితంగా అందిస్తా

### -కైట్స్ అకాడమీ అసోసియేషన్ డైరెక్టర్ వాంకుడోత్ తిరుపతిరావు



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూన్4:**ఖమ్మం పట్టణంలోని కైట్స్ అకాడమీ నుండి ఎంతో మంది నిరుద్యోగులను ఉద్యోగార్ధులు గా తీర్చిదిద్దిన వాంకుడోత్ తిరుపతిరావు మరొక గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.తిరుమలాయపాలెం మండలం పైనంపల్లి గ్రామ పేదింటి ఆడబిడ్డల కళ్యాణానికి పుస్తె ఇచ్చి ఇంటి పెద్ద కొడుకు గా ఉంటానని తెలిపారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గెలుపు పురస్కరించుకొని తాజాగా కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపీగా పోటీ చేసిన రామసహాయం రఘురాం రెడ్డి గెలుపును పురస్కరించుకొని బిసి,ఎస్సీ,ఎస్టీ మైనారిటీ అగ్రకుల పేదలకు బన్నీ బంజారా యూత్ అసోసియేషన్ తరపున తెలియజేశారు.ప్రతి పేదింటిలో పెండ్లి పెళ్లి చేసుకునేటటువంటి ఆడపడుచుకు తల్లి ఇంటి తరఫున ఇచ్చేటటువంటి బంగారు పుస్తెను కానుకగా కైట్స్ అకాడమీ అసోసియేషన్ తరపున ఇస్తామని తెలియజేశారు.ప్రతి పేదింటి యువకులు పెళ్లి చేసుకునే సందర్భంగా అతని ఇంటికి అర క్వింటా బియ్యాన్ని అందజేస్తామని కైట్స్ అకాడమీ అసోసియేషన్ డైరెక్టర్ వాంకుడోత్ తిరుపతిరావు ప్రకటించారు.పైనంపల్లి గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని ఆయన తెలిపారు.

### పిండిప్రోలు లో సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ శ్రేణులు

### -రామసహాయం రఘురాం రెడ్డి విజయాన్ని ఆస్వాదిస్తూ కేక్ కట్ చేసిన కాంగ్రెస్ శ్రేణులు



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూన్4:**పార్లమెంట్ ఎన్నికల ఫలితాలలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి భారీ విజయం తో గెలుపొందారు.ఈ విజయాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ ఆదేశాల మేరకు తిరుమలా పాలెం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో దూదిమెట్ల వెంకట్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ శ్రేణులు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పదముత్తు సంజీవరావు కాంగ్రెస్ మండల యువజన నాయకులు మెట్టు రవీందర్ పప్పుల నరసింహారావు షేక్ జైల జానీ,లాలు నాగుల మీరా,జాన్ పాషా నజీర్,ధార నాగరాజు,పగిడిపల్లి సునీల్,పిడతల ప్రవీణ్,పిడతల ప్రసన్న,మహేష్,గోపోజి ప్రేమ్,పదిర విజయ్, లింగస్వామి,మహబూబ్ పాషా,గోపి, షేక్ సలీం,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల వేడుకలు



**తొలిఅక్షరం/నర్సింహులపేట,జూన్4:**నర్సింహులపేట మండలంలోని పెద్దమ్మ తల్లికి రెండవ సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముదిరాజులు, మహిళలు అమ్మవారికి బోనాలు మంగళవారం సమర్పించారు.బోనాల్లో పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు ఆకట్టుకున్నాయి.గ్రామస్తులు ఆడబిడ్డలకు కొత్త దుస్తులు పెట్టి ఒడి బియ్యం పోశారు. ఈ కార్యక్రమంలో మంద వెంకన్న,రాజు,కృష్ణ, ఉప్పలయ్య,సోమన్న,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### అంబరాన్ని తాకిన టిడిపి శ్రేణుల సంబరాలు

### -పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి కొండబాల కరుణాకర్



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూన్4:**ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం కూటమి ఘనవిజయం సాధించి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రభుత్వ ఏర్పాటు చేస్తున్న సందర్భంగా ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నాలుగు మండలాలతో పాటు పలు గ్రామాల్లో విజయోత్సవాలు ఘనంగా నిర్వహించారు.కూసుమంచి మండలం, తిరుమలాయపాలెం మండలాల్లో ఏర్పాటు చేసిన విజయోత్సవాలలో పాలేరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కొండబాల కరుణాకర్ హాజరై కార్యకర్తలతో కలసి టపాసులు కాల్చి ప్రజలకు ఆనందం తో మిఠాయిలు పంచారు.అవినీతి కర జగన్ ప్రభుత్వాన్ని ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించారని అభివృద్ధి కారకులు లైన నారాచంద్రబాబు నాయుడుకి తెలుగుదేశం పార్టీకూటమికి పట్టం కట్టారని ఆయన అన్నారు. జగన్ చేసిన అవినీతి కరమైన పనులను వెలికి తీసి జైలుకి పంపిస్తామని కరుణాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నామా ప్రసాద్,కూసుమంచి మండల పార్టీ అధ్యక్షులు మందపల్లి కోటేశ్వరరావు,జిల్లా పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి నాగార్జున శ్రీనివాస్,కర్నాటి అశ్వనీకుమార్ , మల్లీడి రమేష్ ,ఆలశ్యం హరీష్,యడ్లపల్లి కార్తీక్, మల్లీడి నాగేశ్వరరావు,తుళ్లూరి భాస్కర్ రావు, గోవిందు ఎల్లయ్య,నామా ప్రభాకర్,మండలి వీరయ్య రామావత్ శ్రీనివాస్,వడ్డూరి వెంకన్న,ఉపేందర్ తెలుగుదేశం కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రేవంత్ రెడ్డి కి షాక్ ఇచ్చిన బిజెపి

### -బిజెపి గెలుపుతో సంబరాలు చేసుకున్న బిజెపి శ్రేణులు

### -బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూన్4:**రాష్ట్రంలో ఎన్ని స్థానాల్లో బిజెపి అభ్యర్థులకు అఖండ మెజార్టీ ఇచ్చిన ప్రజలకు అదేవిధంగా దేశంలో బిజెపి గెలుపుకు సహకరించిన బీజేపీ నాయకులు కార్యకర్తలకు ధన్యవాదాలు మరియు ఓటర్ దేవుళ్ళ కు పాదాభివందనాలు తెలియజేసినట్లు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్ తెలిపారు మంగళవారం మండల పరిధిలోని కాకరవాయి పైనంపల్లి సోలిపురం రాజారాం ఆయా గ్రామాల్లో బిజెపి శ్రేణులు బాణాసంచి పేల్చి మిఠాయిలు పంచుకొని ఉత్సవంగా గడిపారు.ఈ సందర్భంగా మండల బిజెపి ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ...రాష్ట్రంలో అధికార పార్టీ కాంగ్రెస్ ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి సొంత జిల్లా లో బీజేపీ అభ్యర్థి డి కె అరుణమ్మా దెబ్బకు కాంగ్రెస్ కథం, తక్కువ మెజారిటీ తో బీజేపీ విజయం సాధించడం తో రాష్ట్రంలోనే హాట్ టాపిక్ గా మారుతోంది వరుసగా మొన్న ఎమ్మెల్సీ గా బిఆర్ఎస్ అభ్యర్థి నవీన్ రెడ్డి సొంతం చేసుకోగా ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలల్లో బీజేపీ అభ్యర్థులు విజయ ఢంకా మోగించింది బీజేపీ నాయకులు కార్యకర్తలు భారీగా సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో బిజెపి మళ్ళీ విజయ ఢంకా మోగించి మరో సారి మోడీ ప్రధాని అయ్యేందుకు సహకరించిన బీజేపీ నాయకులు కార్యకర్తలు ఓటర్ దేవుళ్ళకు కృతజ్ఞత లు తెలిపారు.దేశ వ్యాప్తంగా అన్ని పార్టీలు కలిసి బీజేపీ ని ఓడించడానికి కూటమిగా ఏర్పడి ఎన్ని కుట్రలు పన్నినా ఎన్ని విశ్వ ప్రయత్నాలు చేసిన న్యాయం మా వైపు ఉంది.కాబట్టే దేవుడు ఈ దేశానికి పట్టిన చీడ పీడలు తొలగించేందుకు మళ్ళీ బీజేపీ కి అధికారం కల్పించాడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యే లు అధికారంలో ఉండి బీజేపీ నీ ఓడించాలని విశ్వ ప్రయత్నాలు చేశారు ధర్మం ముందు అధర్మం నిలువలేదు అని అన్నారు వచ్చే ఎన్నికలల్లో బిజెపికి ప్రజలు తెలంగాణ లో అధికారం కట్టబెడతారని బీజేపీ జెండా పాతుతామని అన్నారు దేశవ్యాప్తంగా ప్రజలు భారతీయ జనతా పార్టీ మీద నమ్మకం తో దేశ భద్రతా కేవలం బీజేపీ కే సాధ్యమని నమ్మకంతో ఓటువేసి ఓటర్ దేవుళ్ళకు పాదాభివందనాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నవీన్,రాజు మధుకర్,వెంకన్న, పరుశు రాం,ఉపేందర్,జనార్ధన్,ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.


# కాంగ్రెస్స్ పార్టీ ఆద్వర్యంలో విజయోత్సవం

### -ఎంపీగా బలరాం నాయక్ గెలుపు మానుకోట అభివృద్ధికి మలుపు



**తొలి అక్షరం/నెల్లికుదురు,జూన్4:** పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు వెలువడిన నేపథ్యంలో కాంగ్రెస్స్ పార్టీ ఘన విజయం సాధించడం పట్ల మండల కాంగ్రెస్స్ పార్టీ ఆద్వర్యంలో విజయోత్సవం ర్యాలీ చేపట్టి బాణసంచా పేల్చారు.మంగళవారం మండల కేంద్రంలో మహబూబాద్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ భారీ మెజారిటీతో గెలిచిన సందర్భంగా నెల్లికుదుర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లాక్ష్మా రెడ్డి,వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేష్,జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోత్ బాలాజీ నాయక్ ల ఆధ్వర్యంలో మండల హెడ్ క్వార్టర్ అంబెద్కర్ సెంటర్లో టపకాయలు కాల్చి సంబరాలు చేయడం జరిగింది.మానుకోట అభివృధి పథంలో నడిపేందుకు బలరాం నాయక్ లాంటి ప్రజా నాయకుడు అవసరమని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పెరుమాండ్ల మల్లేశం ఎల్లారెడ్డి పులి వెంకన్న,తాళ్ల సతీష్, పెరుమాండ్ల శంకర్ రావుల సతీష్,వెంకన్న క్రాంతి రెడ్డి, బాబూరావు,జగదీష్,పయ్యావుల వెంకటయ్య సింగరపు సుదీర్,పయ్యావుల యాకయ్య తెప్ప శ్రీకాంత్,కొంపల్లి శ్రీశైలం ఎస్టీ,సెల్ అధ్యక్షుడు శ్రీను నాయక్,అశోక్ నాయక్,నరేందర్,ఏర్పుల రాములు,యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నబోయిన శ్రీనివాస్,మద్ది రాజేష్,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పిండిప్రోలు లో టిడిపి శ్రేణుల సంబరాలు



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూన్4:**ఏపీ రాష్ట్రం లోని శాసనసభ పార్లమెంటు కు పోటీ చేసిన తెలుగుదేశం పార్టీ జనసేన అభ్యర్థులకు అఖండ విజయం చేకూర్చినందున మంగళవారం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో పంజా సైదులు ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచుకొని అంబరాన్ని అంటిన సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమం లో పంజా సైదులు పంజా వెంకటేశ్వర్లు ఎర్రసంగి జితేందర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ ను బండకేసి కొట్రీంద్రు

### -మాజీ జడ్పీటిసి జిల్లా ఎస్సి సెల్ నాయకులు.హెచ్ వెంకటేశ్వర్లు



**తొలి అక్షరం/నెల్లికుదురు,జూన్4:** ఇటీవలి జరిగిన పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ పార్టీని బండజేసి కోటింద్రని జిల్లా ఎస్సి సెల్ నాయకులు మాజీ జడ్పీటిసి హెచ్ వెంకటేశ్వర్లు ఎద్దేవాచేశారు.మంగళవారం పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ విజయం సాధించడం పట్ల అయన తొలి అక్షరంతో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన నేపథ్యంలో ఓటమిని చవి చూసినగాని బుద్ధి రాలేదని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్స్ ప్రభుత్వం ఏర్పడి ఆరునెలలు కాకముందే ఆరు గ్యారెంటిలను విమర్శించడం సిగ్గు చేటని,కాంగ్రెస్స్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఇంటింటికి సంక్షేమ కార్యక్రమాలు అందించడం జరుగుతుందన్నారు. పార్ల మెంట్ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి విజయం బిఆర్ ఎస్ పార్టీకి చెంపపెట్టని ఇకనైనా ప్రభుత్వానికి సాకరించి విమర్శలు చేయడం మానుకోవాలని, మానుకోట ఎంపీ బలరాం నాయక్ ను భారీ మెజారిటీతో విజయం సాధించడం కోసం కృషి చేసి ప్రతి కార్యకర్త కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసారు.

### బాధిత కుటుంబాలకు క్వింట బియ్యం అందజేత

### -జడ్పీ ఫ్లోర్ లీడర్ తొర్రూర్ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (సాంబ):**తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని అంబెద్కర్ నగర్ మున్సిపాలిటీ 6వ వార్డు కి చెందిన మంగళపల్లి కోడిగుడ్ల నిర్మల,మంగళపెల్లి పల్ల ఈరమ్మ ఇటీవల మరణించిన విషయం తెలిసిందే.మరణించిన కుటుంబాలకు సహాయార్థం ఒక్కొక్కరికి 50కిలోల చొప్పున వారి కుటుంబ సభ్యులకు అందజేసిన జెడ్పి ఫ్లోర్ లీడర్ తొర్రూర్ జడ్పీటీసీ మంగళపెల్లి శ్రీనివాస్.

ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ 6వ వార్డు భారాస పార్టీ అధ్యక్షులు రాయిశెట్టి వెంకన్న,మంగళపల్లి స్వామి,రాయిశెట్టి ఉపేందర్,డిష్ యాకయ్య, ఎల్లయ్య,యువజన నాయకులు,యాకేందర్,రాజు, నాగరాజు,శ్రీకాంత్,మధు,రాజు,సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు

### -ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి






**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(సైదులు),జూన్4:**వరంగల్ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య కు అత్యధిక మెజార్టీతో విజయం సాధించేందుకు అహర్నిశలు కృషి చేసి, కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రజాప్రతినిధులకు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డిలు అభినందనలు,కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..2023 ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచారని తెలిపారు.అదే స్ఫూర్తితో ఎంపీ అభ్యర్థి కడియం కావ్య కు అండగా నిలిచి వరంగల్ పార్లమెంటులో పాలకుర్తి నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపుని తీసుకువచ్చారని తెలిపారు.అసెంబ్లీ ఎన్నికలు,పార్లమెంటు ఎన్నికలను స్ఫూర్తిగా తీసుకొని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని, ప్రతిపక్ష పార్టీల కు మట్టి కల్పించాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# నైరుతి వానలపై ఆశలు



నాలుగు రోజుల క్రితం కేరళలోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు మొన్ననే పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌ను, తాజాగా నిన్న తెలంగాణను పలకరించాయి. అనుకున్న సమయానికంటే ఈసారి కాస్త ముందుగానే నైరుతి అడుగుపెట్టిందని చెప్పాలి. దీనికి రేమాల్ తుపాను కూడా ఒక కారణం. తుపాను కారణంగా నైరుతి రుతుపవనాలు వేగం పుంజుకుని, వారం రోజుల ముందుగానే కేరళలోకి ప్రవేశించాయి. తుపాను కారణంగానే ఇటు కేరళలోనూ, అటు ఈశాన్య రాష్ట్రాలలోనూ ఒకేసారి వర్షాలు మొదలయ్యాయి. ఈసారి వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని, దక్షిణాది రాష్ట్రాలలో జూన్‌లో కాస్త తక్కువ వర్షపాతం నమోదైనా, ఆగస్టు, సెప్టెంబర్ మాసాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ ఇప్పటికే పలు దఫాలు ఘంటాపథంగా చెప్పిన నేపథ్యం లో అన్నదాతలలో ఆశలు మోసులెత్తుతున్నాయి.సకాలంలో దుక్కి దున్ని, విత్తు విత్తి వర్షం కోసం ఆకాశం వైపు నిస్తేజంగా చూసే అన్నదాత ఈసారి కొండంత ధీమాగా ఉండటానికి వాతావరణ శాఖ వర్షాలపై పదే పదే మోసుకొస్తున్న ఈ చల్లని కబుర్లే కారణం. కేవలం రైతులే కాదు, ఈ ఏడాది ప్రచండమైన ఎండలతో తల్లడిల్లిపోయిన ప్రతి ఒక్కరూ వర్షాలు ఎప్పుడెప్పుడు వస్తాయా అని ఎదురు చూస్తున్నారు. గత ఏడాది ఫిబ్రవరిలో మొదలైన ఎల్‌నినో ప్రభావంతో నిరుడు వర్షాలు కురవలేదు సరికదా, ఈ ఏడాది ఎండలు మండిపోయాయి. అనేక రాష్ట్రాల్లో దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయి. గుక్కెడు నీటి కోసం జనం అల్లాడిపోయారు. పచ్చని చెట్లతో అలరారే బెంగళూరు వంటి మహానగరం కూడా నీటి ఎద్దడికి బెంబేలెత్తిపోయిందంటే పరిస్థితి ఎంత విషమించిందో అర్థం చేసుకోవచ్చు.గత ఏడాది అక్టోబర్ నుంచి ఈ ఏడాది మార్చి వరకూ 136 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావలసి ఉండగా 59.2 మి.మి. వర్షపాతం మాత్రమే రికార్డు కావడం వర్షాభావ పరిస్థితులు ఎంత తీవ్రంగా ఉన్నాయో విశదపరుస్తోంది. దీనికితోడు ఎండల ప్రభావంతో శ్రీశైలం, నాగార్జునసాగర్, జూరాల తదితర ప్రధాన ప్రాజెక్టులలోనూ నీళ్లు అడుగంటాయి. ఒక దశలో బెంగళూరులో నెలకొన్న మంచినీటి ఎద్దడి హైదరాబాద్‌కూ తప్పదేమోనని అనిపించినా, రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో తీసుకున్న నిర్ణయాల కారణంగా జలగండం నుంచి గట్టెక్కగలిగాం.వర్షాభావం కారణంగా వ్యవసాయం కునారిల్లి, పంటల దిగుబడులు తగ్గి ఆహార ధాన్యాల ధరలు ఆకాశాన్నంటాయి. కూరగాయల ధరలు కూడా మున్నెన్నడూ లేని రీతిలో భగ్గుమన్నాయి. ఈ ప్రభావం దేశ ఆర్థిక పరిస్థితి మీద కూడా పడిందనడంలో అతిశయోక్తి లేదు. అయితే అదృష్టవశాత్తూ వర్షాకాలం ఆగమనానికి ముందే ఎల్ నినో ప్రభావం బలహీనపడి లా నినా పుంజుకోవడం, భూమధ్య రేఖ వద్ద పసిఫిక్ మహాసముద్రం చల్లబడటం వంటి పరిస్థితుల కారణంగా అధిక వర్షాలకు సానుకూలమైన వాతావరణం కనిపిస్తోంది. గమనించివలసిన విషయం ఏమిటంటే, వాతావరణ శాఖ అంచనాలు నిజమైన పక్షంలో, ఈ ఏడాది ఎండలు మండిపోయినట్లే, వానాకాలంలో అతివృష్టి కూడా కల్లోలం సృష్టించక మానదు. చిన్నపాటి వర్షానికే ఏళ్లూఊళ్లూ ఏకమయ్యే పరిస్థితి ఉన్న హైదరాబాద్ మహానగరం పరిస్థితి తలచుకుంటే ఒళ్లు జలదరిస్తుంది. డ్రైనేజీలు నిండిపోయి, వర్షపునీరు పోయే మార్గంలేక రోడ్లే కాలువలుగా మారే భాగ్యనగరంలో తెరచి ఉంచిన మాన్ హోల్స్ ఎందరి ప్రాణాలనో కబళించిన దాఖలాలు కోకొల్లలు.చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా తాత్కాలిక పరిష్కారానికి చర్యలు చేపట్టే అధికార గణం, సమస్య శాశ్వత పరిష్కారానికి నడుం బిగించకపోవడమే ఈ అనర్థాలకు కారణమవుతోంది. భారీ వర్షాలు కురవక ముందే, అధికార యంత్రాంగం రంగంలోకి దిగి మ్యాన్ హోల్స్ సరిచేయడం, డ్రైనేజీలలో పూడిక తీయడం, ప్రాజెక్టులు, రిజర్వాయర్ గేట్లకు మరమ్మతులు వంటివి చేపట్టాలి. అన్నదాతలకు కాలం కలసివస్తున్న ఈ సమయంలో సమయానుకూలంగా తగిన సలహాలు సూచనలు చేస్తూ వారిని ముందుకు నడిపించాల్సిన బాధ్యత వాతావరణ శాఖపై ఉంది. అలాగే విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులోకి చేర్చి, అన్నదాతకు ప్రభుత్వాలు అండగా నిలబడవలసిన సమయమిది. ఎన్నికలు ముగిసి, రేపోమాపో కొత్త ప్రభుత్వాలు కొలువు దీరనున్న నేపథ్యంలో పాలకులు రాబోయే భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకుని, అనర్థాలు జరగకుండా చూడటంతో పాటు నేలపై రాలే ప్రతి చినుకూ సద్వినియోగమయ్యేలా పథక రచన చేయడం తక్షణ ఆవశ్యకత.

# వాతావరణ సంక్షోభం



వాతావరణ మార్పు, పర్యావరణ పరిరక్షణ కోసం భారతదేశం స్పష్టమైన రోడ్ మ్యాప్‌తో 21వ శతాబ్దిలోకి పయనిస్తోంది' అని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గత ఏడాది ప్రపంచ పర్యావరణ దినోత్సవం (జూన్ 5) సందర్భంగా ఇచ్చిన సందేశంలో తెలిపారు. 'నేడు భారత దేశం పర్యావరణం, ఆర్థిక వ్యవస్థల మధ్య సంపూర్ణ సంతులనం ఏ విధంగా సాధించాలో అన్న విషయంలో ప్రపంచానికి మార్గదర్శిగా నిలిచింది' అంటూ గత డిసెంబర్‌లో కాప్ సదస్సులో ప్రసంగిస్తూ చెప్పారు. ఈ విధంగా జాతీయ, అంతర్జాతీయ వేదికల నుండి మన ప్రధాని పర్యావరణ కార్యాచరణలో భారత్ పాత్ర గురించి ఎన్నో గంభీరమైన ప్రసంగాలు చేస్తూ వచ్చారు.

అయితే, 2022 ప్రపంచ పర్యావరణ పనితీరు సూచికలో 180 దేశాలలో 180వ స్థానంలో ఉన్నామంటే ఎటువంటి దుర్బలమైన పరిస్థితుల్లో ఉన్నా మో అర్థం అవుతుంది. ఆయన ప్రసంగాలలో నెలకొన్న గాంభీర్యం బడ్జెట్ కేటాయింపులలో, కార్యాచరణలో కనిపించకపోవడమే అందుకు ప్రధాన కారణమని గమనించాలి. చరిత్రలో ఎరుగని భారీ ఉష్ణోగ్రతలను ఢిల్లీ, నాగపూర్ వంటి నగరాలు ప్రస్తుతం చవిచూస్తున్నాయి. పర్వతాలలో అతి పిన్న వయస్సుగల హిమాలయ పర్వతాలు విచ్చలవిడి అభివృద్ధి నమూనాల కారణంగా గతించిపోతున్నాయి. సిక్కిం, ఉత్తరాఖండ్‌లలో సంభవిస్తున్న భారీ వర్షాలతో పలు ప్రాంతాలు కొట్టుకుపోవడం గమనిస్తుంటే పర్యావరణంపై ఎటువంటి విష ప్రభావం చూపుతుందో అర్థం అవుతుంది.పర్యాటక రంగానికి ప్రాధాన్యత పేరుతో హిమాలయాల విధ్వంసానికి పూనుకొంటున్నామనే ఆందోళన కలుగుతుంది. మరోవంక సులభతర వ్యాపారంలో భారత దేశం 2014లో 142వ రాంక్‌లో ఉంటే, ప్రపంచ బ్యాంకు ఈ రాంక్‌లు ఇవ్వడం ఆపివేసిన 2019లో 63వ రాంక్‌కు చేరుకున్నాము. కానీ పర్యావరణంలో మాత్రం 2012లో 125వ రాంక్ లో ఉంటే 2022 నాటికి 180వ రాంక్‌కు దిగజారిపోయాము. తాజాగా పర్యావరణ పత్రిక డౌన్‌తో ఎర్త్‌తో కలిసి సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ (సిఎస్ఇ)విడుదల చేసిన వార్షిక గణాంకాలు సైతం పర్యావరణ విధ్వంసం ఫలితంగా ఎంతగా దిగజారిపోతున్నామో వెల్లడి చేస్తున్నాయి.మరో వారం రోజులలో దేశంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు కాబోతున్న సమయంలో కఠిన వాస్తవాలతో కూడిన ఈ గణాంకాలు వారికి ఓ విధంగా కనువిప్పు కాగలవని ఆశిద్దాము. ఈ నివేదిక వెల్లడించిన గణాంకాలు భయంకరమైన చిత్రాన్ని చిత్రించాయి.కానీ అందులో ఒక అవకాశం దాపురించింది. ఈ నివేదిక కొత్త పాలన ప్రాధాన్యతలను వివరిస్తుంది. -ఈ రోజు మనం ఎదుర్కొంటున్న వాతావరణ సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని మన అభివృద్ధి ప్రణాళికలను రూపొందించాల్సిన రంగాలను సూచిస్తుంది' అని సిఎస్ఇ డైరెక్టర్ జనరల్ సునీతా నారాయణ్ తెలిపారు .ఐక్యరాజ్యసమితి సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ లక్ష్యాలను చేరుకోవడానికి సంసిద్ధతకు సంబంధించి 166 దేశాలలో భారతదేశం 112వ స్థానంలో ఉంది.

భారత దేశ పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి (హైడ్రోతో సహా) వాస్తవానికి 2022-23, 2023- 24 మధ్య 1.5% తగ్గింది. 23 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో ఉత్పత్తిపడిపోయింది. తలసరి ఆరోగ్య వ్యయం కూడా తగ్గుతోంది. 12 రాష్ట్రాలు జాతీయ సగటు కంటే దిగువన ఉన్నాయి. జాతీయ పంటల బీమా పథకం కింద బీమా చేయబడిన ప్రాంతం 2022- 23లో పథకం ప్రారంభించినప్పటితో పోలిస్తే 12 శాతం తగ్గింది.

అనేక రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు తక్కువ తలసరి ఆరోగ్య వ్యయం, అధిక సంక్రమించని వ్యాధుల సంభవం, పునరుత్పాదక శక్తి ఉత్పత్తి క్షీణించడం, సరిపోని పంట బీమా కవరేజీతో పోరాడుతున్నాయని గణాంకాలు స్పష్టం చేస్తున్నట్లు డౌన్ టు ఎర్త్ మేనేజింగ్ ఎడిటర్ రిచర్డ్ మహాపాత్ర తెలిపారు. 26 రాష్ట్రాలు/ యుటిలలో మొత్తం మరణాలలో 50% నాన్-కమ్యూనికేబుల్ డిసీజెస్. ఢిల్లీ, గోవా, కేరళ, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్, తెలంగాణ, దేశంలోని ఈశాన్య ప్రాంతాల్లోని చాలా రాష్ట్రాలు ఉన్నాయి. 23 రాష్ట్రాలు / యుటిలు గ్రామీణ గృహాలలో 100 శాతం కుళాయి నీటి కనెక్షన్‌లను సాధించలేదు. పశ్చిమ బెంగాల్ వెనుకబడిన రాష్ట్రాలలో ఒకటిగా అవతరించింది. తొమ్మిది రాష్ట్రాలు/ యుటిలలో వాయు కాలుష్య స్థాయిలు చాలా ఎక్కువగా ఉన్నా యి.నిర్దుష్టమైన ప్రణాళిక లేకుండా విశృంఖలంగా జాతీయ రహదారుల విస్తరణ చేపడుతూ ఉండడంతో వ్యవసాయ భూములు తగ్గిపోతున్నాయి. ఎప్పుడూ నాలుగేళ్లకు సరిపడే ఆహార ధాన్యాలు నిల్వఉండే దేశంలో ఇప్పుడు ఒక ఏడాది పంటల ఉత్పత్తి తగ్గితే ఆహార కొరతే అనే భయం వెంటాడుతున్నది. దేశం ఆహార భద్రత ప్రశ్నార్థకంగా మారే ఆందోళన వ్యక్తం అవుతుంది. తలసరి విద్యుత్ లభ్యత పరంగా, 16 రాష్ట్రాలు/ యుటిలు జాతీయ సగటు కంటే తక్కువగా ఉన్నాయి. ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, కేరళ, జారండ్, అసోం, బీహార్ వంటి పెద్ద రాష్ట్రాలు ఈ జాబితాలో ఉన్నాయి. 2023లో భారతదేశం అత్యంత వేడి వాతావరణం చూసింది. దేశంలోని 36 రాస్త్రాలు/ యుటిలు ఉంటే 26 రాష్ట్రాలలోని 102 వాతావరణ స్టేషన్లు రికార్డ్ బ్రేకింగ్ ఉష్ణోగ్రతలను చూశాయి.అదే సమయంలో 23 రాష్ట్రాలు/ యుటిలలో 69 వాతావరణ స్టేషన్లు రికార్డు స్థాయిలో వర్షపాతాన్ని నమోదు చేశాయి. జనవరి 1 నుండి డిసెంబర్ 31, 2023 మధ్య, భారత దేశం 365 రోజులలో 318 రోజులలో తీవ్రమైన వాతావరణ పరిస్థితులను ఎదుర్కొందని నివేదిక పేర్కొంది. ఈ సంఘటనలు 3,287 మంది ప్రాణాలను బలిగొన్నాయి. 2.2 మిలియన్ హెక్టార్ల పంట విస్తీర్ణాన్ని నాశనం చేశాయి.

2023 మొదటి మూడు నెలల్లో, మెరుపులు, తుఫానులు అత్యంత తరచుగా సంభవించే తీవ్రమైన వాతావరణ సంఘటనలుగా ఉన్నాయి. ప్రపంచంలో అత్యంత విపత్తు ప్రభావ దేశాలలో భారతదేశం 20వ దేశంగా ఉన్నట్లు ఈ నివేదిక పరిశోధకురాలలో ఒకరైన కిరణ్ పాండే తెలిపారు. గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాల పరంగా, భారత దేశపు వాటా 1994 నుండి 2019 మధ్య 115 శాతం పెరిగిందని తెలిపారు. 2019 లో దేశం 2,647 మిలియన్ టన్నుల కార్బన్‌డయాక్సైడ్‌ను విడుదల చేసింది.ఇంధన పరిశ్రమ అతిపెద్ద ఉద్గారిణి. 2019లో మొత్తం జాతీయ కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాల్లో 76% వాటాను కలిగి ఉంది.

నీటి కొరత, నీటి కాలుష్యం, నగరాల్లో వాయు కాలుష్యం, క్షీణిస్తున్న ప్రజా రవాణా మొదలైనవి పర్యావరణ సమతుల్యం భారత దేశం ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యలు. వీటికి కేంద్రంలో ఏర్పడే ప్రభుత్వం తగు ప్రాధాన్యతలు ఇవ్వగలదని ఆశిద్దాము. వాతావరణ మార్పుల సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు రూపొందించుకోవాల్సిన అవసరాన్ని పాలకులు గుర్తించాలి. వాతావరణ మార్పుకు తగు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారానే అభివృద్ధి, జీవనోపాధి, అందరికీ శ్రేయస్సు సాధ్యం కాగలదని గమనించాలి. విశృంఖలంగా భారీ అభివృద్ధి ప్రాజెక్టలకు ఆమోదాలు తెల్పడం, పర్యావరణ, అటవీ, తీరప్రాంతాలు, వన్యప్రాణులు, జీవారణ్యం, గనులు, ఇతర సహజ వనరుల కు సంబంధించిన చట్టాలను బలహీనపరచడం ద్వారా పర్యావరణ విధ్వంసానికి ప్రభుత్వం దోహపడతున్నది. ప్రకాష్ జవదేకర్, ప్రస్తుతం భూపేంద్ర యాదవ్ పర్యావరణ మంత్రులుగా విచ్చలవిడిగా పర్యావరణ అనుమతులు ఇస్తూ ఉండడంతో పర్యావరణ విధ్వంసంపై మార్గం ఏర్పర్చిన్నట్లు అవుతున్నది. కేంద్రంలోని పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ 2018లో 577 పర్యావరణ, అటవీ, వన్యప్రాణ, తీరప్రాంత అనుమతులు మంజూరు చేస్తే, వాటి సంఖ్య 2022లో 21 రెట్లు పెరిగి 12,499 అనుమతులు ఇచ్చారు.అభివృద్ధి పేరుతో ప్రభుత్వం పర్యావరణ విధ్వసంకు ఏ విధంగా దోహదపడుతుందో ఈ గణాంకాలే స్పష్టం చేస్తున్నాయి.

పర్యావరణ అనుమతులకు 2018లో సగటున 150 రోజుల వ్యవధి పడితే, ఆ వ్యవధిని 2022లో 70 రోజులకు తగ్గించడం గమనార్హం. పర్యావరణ ప్రభావ అంచనా నోటిఫికేషన్, 2016కు 2018 నుండి 2023 మధ్య 100కు పైగా సవరణలు చేశారు. అంటే పర్యావరణ అనుమతులు ఇవ్వడంలో పర్యావరణ ప్రభావం గురించి అవసరమైన అంచనా వేయడంలో ప్రభుత్వం ఎంతో తొందరపాటుతో వ్యవహరిస్తున్నట్లు భావించాల్సి వస్తుంది. చాలా సవరణలను 'ప్రజా ప్రయోజనం' పేరుతో ప్రజల మద్దతు అవసరం లేకుండా, ప్రజాభిప్రాయ సేకరణ అవసరం లేకుండా చేస్తుండటం జరుగుతుంది. భారీ ప్రాజెక్టుల విషయంలో ప్రభావానికి గురయ్యే ప్రజల అభిప్రాయాలు సేకరించడం పట్ల ఎగవేత ధోరణి కనిపిస్తుంది. కనీసం వారి పునరావాసం, పరిహారం వంటి విషయాలలో సైతం నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నారు.

అభివ మానవ, స్థిరమైన అభివృద్ధి గురించి ఏమాత్రం పట్టించుకోవడం లేదు. అందుకనే నేడు మనం అనుసరిస్తున్న అభివృద్ధి నమూనా పర్యావరణ విధ్వంసాన్ని వేగవంతం కావిస్తున్నది

## పవన్ కళ్యాణ్ ఘన విజయంతో నర్సంపేటలో పార్టీ శ్రేణుల సంబరాలు



**తొలి అక్షరం/చెన్నారావుపేట(నర్సంపేట),జూన్4:** జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆంధ్ర పాలిటిక్స్ లో పోటీ చేసి ఘన విజయం సాధించిన సందర్భంగా నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్డు కూడలిలో ప్రజలకు స్వీట్లను పంపిణీ చేసిన నియోజవర్గ ఇన్చార్జ్ మేరుగు శివకోటి యాదవ్, ఆనందోత్సాహంతో రంగులు పూసుకున్న పార్టీ శ్రేణులు పవన్ కళ్యాణ్ గెలుపు రాజకీయ చరిత్రలో ఒక మైలురాయి,జనసేన 21 /21 సీట్లు సాధించడం గొప్ప విషయం, రేపు తెలంగాణలో జనసేన పార్టీ బలోపేతంకు గొప్ప నాంది ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీఏ కూటమి గెలుపు సునామి ప్రజల్లో వచ్చిన గొప్ప మార్పుకు సంకేతం ఈ వేడుకల లో నర్సంపేట నియోజవర్గ జనసేన పార్టీ నాయకులు వంగమధు,ఓర్సు రాజేందర్,బొబ్బ పృథ్వీరాజ్,రొడ్డ శ్రీకాంత్,షేక్ హుస్సేన్,మిలాన్,గంగుల రంజిత్,దేవి,డ్ నాగరాజు,పోషాల కార్తిక్,రాపోలు సురేష్,శ్యాం నవజీవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ బలరాం నాయక్ గెలిపించిన కార్యకర్తలకు కృతజ్ఞతలు

### -జిల్లా కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు పల్ల మాలతి రెడ్డి





**తొలి అక్షర/నర్సింహులపేట,జూన్4:** మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ సుమారు మూడు లక్షల 50 వేల భారీ మెజారిటీతో గెలిపించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు పల్ల మాలతి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి, పెద్దనాగారం స్టేజ్ మాజీ సర్పంచ్ బొబ్బ సోమిరెడ్డి లు కృతజ్ఞతలు తెలిపారు.ఎంపీ ఎన్నికల ఫలితాలపై మంగళవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఎంపీ బలరాం నాయక్ గెలుపుకు సహకరించి, కష్టపడిన పనిచేసిన కాంగ్రెస్ నాయకులకు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల ప్రజలకు, ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు.ఇంత భారీ మెజారిటీతో బలరాం నాయక్ గెలుపుకు సహకరించిన, మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల కాంగ్రెస్ నాయకులకు,కార్యకర్తలకు, మిత్రపక్ష పార్టీలు అయిన సిపిఎం, సీపీఐ, సీపీఐ(ఎంఎల్),నాయకులు,కార్యకర్తలకు గెలుపునకు సహకరించిన ప్రతి ఒక్క ఓటరుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## శ్రీ వేంకటేశ్వర అగ్రిమాల్ ఫర్టిలైజర్స్ పెస్టిలైజర్స్ సీడ్స్ ఓపెనింగ్ చేసిన

### -డోర్నకల్ శాసన సభ్యులు రాంచంద్రు నాయక్.



**తొలిఅక్షరం/నర్సింహులపేట,జూన్4:** నర్సింహులపేట మండలం కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర అగ్రిమాల్ ఫర్టిలైజర్స్ పెస్టిలైజర్స్ సీడ్స్ ని ప్రారంభించిన డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ రిబ్బన్ కట్ చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ..యువత అన్ని రంగాల్లో ముందు ఉండాలని ఆయన చేప్పారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జినకల రమేష్, మరిపెడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్ , రాజ్ కూమార్,శ్రీనివాస్,నరేష్, పాపలాల్,లచ్చు, వీరన్న,వీరు,నగేష్,రామెజీ తదితరులు పాల్గోన్నారు.

## కేంద్రంలో మోడీ హ్యాట్రిక్ కార్యకర్తల్లో సంబరాలు

### -శ్రీరామగిరి బిజేపి గ్రామ శాఖ ఆద్వర్యంలో



**తొలి అక్షరం/నెల్లికుదురు,జూన్4:** కేంద్రంలో ప్రధానిగా మోడీ హ్యాట్రిక్ సాధించి నేపథ్యంలో బిజెపి కార్యకర్తలు బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.మంగళవారం నెల్లికుదురు మండలం శ్రీరామగిరి బిజెపి గ్రామ శాఖ ఆద్వర్యంలో స్వీట్లు పంపిణీ చేసిన పిమ్మట బాణసంచా కాల్చి నినాదాలు చేశారు.మోడీ హయంలో దేశం సుభిక్షంగా వుందని దేశ ప్రజలు మరోమారు ప్రధానిగా మోడీనే కోరుకున్నారనారాడనికి ఎన్నికల ఫలితాలు భారీ మెజారిటీతో బిజెపికి అందించారని కార్యకర్తలు నాయకులుసంబరాలుజరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పోరండ్ల రవితేజ,మద్దెల సుధాకర్,అంగోతు యాకన్న,రొయ్యల చంటి నరేష్ రంజిత్,మహేష్,నాగరాజు,సతీష్,శశి, తదితరులు పాల్గొన్నారు.

# టైటానిక్ మునగడానికి 25 ఏళ్ల ముందే భారత్‌లో ఘోర ప్రమాదం, సముద్రంలో మునిగిపోయిన 750 మంది.. అసలేం జరిగింది?

ఇది 137 సంవత్సరాల కిందట జరిగిన పెనుప్రమాదం. 1887 మే 25న జాన్ లారెన్స్ అనే ఓడ సముద్రంలో ఘోర ప్రమాదానికి గురైంది. ఈ ఓడ కలకత్తా (ఇప్పుడు కోల్‌కతా) నుంచి పూరీకి వెళుతుండగా భాగీరథి నదీ ముఖద్వారం వద్ద సాగర్ ద్వీప ప్రాంతంలో ప్రమాదానికి గురైంది.

ఈ ఓడకు సంబంధించిన కంపెనీ వెల్లడించిన సమాచారం ప్రకారం, మొత్తం 750 మంది ప్రయాణికులు ఓడలో ఉన్నారు. ఈ ప్రమాద వార్తను ఆనాటి దినపత్రికలు ప్రచురించాయి. ప్రయాణికుల్లో ఒక్కరు కూడా ప్రాణాలతో బయటపడలేదని రాశాయి. అయితే ఈ ప్రమాదం చరిత్ర పుటలను తిరగేసిన బీబీసీకి ఆ ప్రమాదం నుంచి అనివార్య కారణాల వల్ల చివరి నిమిషంలో ఆ ఓడలో ప్రయాణం చేయని కొంతమంది పేర్లు, వారి సమాచారం తెలిసింది. ఈ ఓడ ప్రమాదం జరిగిన పాతికేళ్ళకే టైటానిక్ ప్రమాదం చోటుచేసుకుంది. నిజానికి ఈ రెండు ప్రమాదాలు పోల్చదగినవి కాకపోయినా, జాన్ లారెన్స్ ఓడ ప్రమాదం ఆ సమయానికి చాలా ఘోరమైనది.

రబీంద్రనాథ్ ఠాగూర్ తాను రాసిన 'సింధ్ తరంగ్' కవితను లారెన్స్ ఓడ ప్రమాద మృతులకు అంకితమిచ్చారు. "ఇది కచ్చితంగా తూర్పు అర్ధగోళంలో జరిగిన ఓ దురదృష్టకర ప్రమాదం. ఒడిశా తీర ప్రాంతంలో మొత్తం 130 ఓడలు మునిగిపోయాయి. బ్రిటన్ అడ్మిరాల్టీ నుంచి ఈ సమాచారం పొందాను. అమెరికా నుంచి ప్రపంచంలోని వివిధ ప్రాంతాలకు బయల్దేరే ఓడల సమయాన్ని నిర్ణయించడం, వాటి ప్రయాణ మార్గం, మ్యాప్‌లను రూపొందించే బాధ్యత ఈ విభాగానిదే" అని ఒడిశా పరిశోధకుడు, రచయిత అనిల్ ధీర్ చెప్పారు.

ఈ ఓడ ప్రమాదం జరిగే సమయానికే హౌరా నుంచి దక్షిణ భారతానికి రైలు మార్గం పూర్తిగా అభివృద్ధి చెందలేదు. ఓడ ప్రమాదం జరిగిన 12, 13 ఏళ్ళ తరువాత హౌరా స్టేషన్ నుంచి కటక్‌కు రైలు ప్రయాణం 1899–1990 మధ్య ప్రారంభమైంది. కటక్ నుంచి పూరీకి మరో లైను ఉండేది. అంతకుముందు బెంగాల్ ప్రజలు పూరీ జగన్నాథుడిని దర్శించుకోవాలంటే ఎడ్లబండ్లపై ప్రయాణించేవారు. లేదంటే కాలినడకన వెళ్ళేవారు. ఇలాంటి ప్రయాణికులను దృష్టిలో పెట్టుకుని అనేక షిప్పింగ్ కంపెనీలు ప్రత్యేక సర్వీసులను ప్రారంభించాయి. ఓడలు, స్టీమర్ల సేవలు ప్రారంభమయ్యాక చాలామంది బెంగాలీలు మహిళలను, పిల్లలను స్టీమర్లలో, ఓడల్లో ఎక్కించి తాము కాలినడకనో, లేదంటే ఎడ్లబండిపైనో బయల్దేరేవారు.

"వాటిలో చాలామటుకు పాతబడిపోయినవి, దాదాపుగా చివరిదశకు చేరుకున్నవే. ఇతర మార్గాలలో దీర్ఘకాలం పనిచేసిన వీటిని చివరిదశలో తక్కువ దూర ప్రయాణాలకు వినియోగించడానికి ఇక్కడకు పంపారు" అని అనిల్ ధీర్ చెప్పారు.

సర్ జాన్ లారెన్స్ ఓడ కూడా అటువంటిదే. ఇది కోల్‌కతాలోని గంగా ఘాట్ నుంచి ఒడిశాలోని చంద్‌బాలీ వరకు ప్రయాణించేది.

స్వామి వివేకానంద సోదరుడు మహేంద్రనాథ్ దత్తా రాసిన 'అజాతశత్రు శ్రీమత్ స్వామి బ్రహ్మానంద' పుస్తకంలో ఈ మార్గం గురించి వివరించారు.

ప్రస్తుతం ఇంటర్నెట్‌లో లభ్యమవుతున్న ఈ పుస్తకం చివరిసారిగా 1939–40లో ప్రచురితమైంది. ఆ పుస్తకంలోని 64వ పేజీలో "ఆ రోజులలో ప్రజలు పూరీకి వెళ్ళడానికి ఓడలో చంద్‌బాలీ చేరుకునేరువారు. అక్కడి నుంచి ఎడ్లబండ్లపై వెళ్ళేవారు" అని మహేంద్ర దత్తా రాశారు.

ఆ ఏడాది మే 25న సర్ జాన్ లారెన్స్ కలకత్తా (ప్రస్తుతం కోల్‌కతా)లోని దుర్గా ప్రసాద్ ఛోటాలాల్ ఘాట్ నుంచి బయల్దేరింది. కొన్ని రోజుల తరువాత అషాఢ మాసంలో పూరీ జగన్నాథుడి రథయాత్ర మొదలు కానుంది. ఈ ఉత్సవం చూసేందుకు బయల్దేరిన ప్రయాణికులతో ఓడ కిక్కిరిసిపోయింది. ఆ రోజుల్లో ఏ ఓడ ఎక్కడి నుంచి ఎక్కడికి ప్రయాణిస్తుందనే వివరాలను ప్రకటనల రూపంలో ఇంగ్లీష్ మ్యాన్ పత్రికల్లో కలకత్తా నుంచి మధ్యధరా సముద్రం మీదుగా లండన్‌కు నేరుగా వెళ్ళే ఓడలు, కలకత్తా నుంచి దిబ్రూఘఢ్, బాంబే నుంచి లివర్‌పూల్‌కు వెళ్ళే ఓడల వివరాలు ప్రకటించేవారు.

ఆ ప్రకటనల్లోనే సర్ జాన్ లారెన్స్ కార్యకలాపాల గురించి ప్రచురించారు. అందులోనే చంద్‌బాలీ నుంచి కటక్‌కు మరో ఓడను కూడా నడుపుతున్నట్టు ప్రకటించారు.

టైటాన్ సబ్, జేమ్స్ కామెరాన్: 'హెచ్చరించినా పట్టించుకోలేదు.. అందుకే ఈ ప్రమాదం'
23 జూన్ 2023

టైటానిక్ షిప్ ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన ఆ ఆరుగురు చైనీయులు ఏమయ్యారు?
23 జూన్ 2023

మే 25కు ముందు అనేక రోజులపాటు సర్ జాన్ లారెన్స్ టైమ్ టేబుల్ గురించి క్రమం తప్పకుండా ఇంగ్లీష్ మ్యాన్ పేపర్లో ప్రకటనలు వచ్చేవి. దీంతోపాటు సాగర్ ద్వీపం దిశగా ఓ పెద్ద తుపాను రాబోతోందని, దానివల్ల సముద్రం అల్లకల్లోలంగా మారుతుందనే వాతావరణ అంచనా కూడా ప్రచురితమైంది. ఇంగ్లీష్ మ్యాన్ న్యూస్ పేపర్ మే 23వ తేదీ సంచికలో తుపానుకు సంబంధించిన వాతావరణ అంచనా నివేదికను ప్రచురించారు. వివిధ వాతావరణ కేంద్రాలు మే 22న, డైమండ్ ద్వీపం, సాగర్ ద్వీపం ప్రాంతాల సహా సముద్రం అల్లకల్లోలంగా మారిందనే సమాచారాన్ని కలకత్తాకు అందించాయి. అయితే సర్ జాన్ లారెన్స్, ఇతర ఓడలు మే 25న సముద్ర ప్రయాణానికి బయల్దేరడానికి ముందుగానీ, ఆ తరువాత కానీ డైమండ్ హార్బర్ నుంచి సముద్రం గురించిన ఎటువంటి సమాచారమూ కలకత్తాకు అందలేదు. సర్ జాన్ లారెన్స్ ఓడ సహా అనేక ఓడలకు తుపాను కారణంగా జరిగిన నష్టం, చనిపోయిన ప్రయాణికుల వివరాలతో కలకత్తా పోర్టు అధికారి ఓ సవివరమైన నివేదికను బెంగాల్ ప్రభుత్వానికి సమర్పించారు. అండమాన్‌లోని పోర్ట్‌బ్లెయిర్, కలకత్తా మధ్య టెలిగ్రాఫ్ సర్వీసు మొదలై ఉంటే తుపానుకు సంబంధించిన కచ్చితమైన అంచనా అంది ఉండేదని ఆ నాటి వార్తా పత్రికలు రాశాయి. టైటాన్ సబ్ మెర్సిబుల్: 3.8 కిలోమీటర్ల లోతున ఉన్నప్పుడు దానిపై నీటి బరువు 10 వేల టన్నులకు సమానం.. ఎలా పేలిపోవచ్చంటే.. ఓడల సమాచారానికి సంబంధించి ఆ ఓడ చివరగా ఎక్కడుందనే సమాచారాన్ని వార్తా పత్రికల్లో ప్రచురించేవారు. మే 26న ఇంగ్లీష్ మ్యాన్ వార్తా పత్రికలో ప్రచురితమైన సమాచారం మేరకు అంతకుముందు రోజు రాత్రి సర్ జాన్ లారెన్స్ ఓడ కలకత్తాను వీడి సాగర్ ద్వీప్ సమీపంలో ఉంది. ఆ తరువాత రోజు నుంచి ఆ ఓడకు సంబంధించిన ఎటువంటి సమాచారమూ లభించలేదు. కానీ మరోపక్క సర్ జాన్ లారెన్స్ తరువాతి ప్రయాణానికి సంబంధించి వార్తా పత్రికల్లో ప్రతిరోజూ ప్రకటనలు వెలువడుతూనే ఉన్నాయి. మే 27న ఓడకు సంబంధించిన ఏజెంట్లు చంద్‌బలి నుంచి ఓడ తమ ప్రాంతానికి చేరలేదని కలకత్తాకు టెలిగ్రామ్ పంపారు. దీంతో తుపాను భారీ విధ్వంసం సృష్టించిందని బ్రిటిష్ ప్రభుత్వం తెలుసుకోగలిగింది. దీంతో సహాయక చర్యలు చేపట్టేందుకు కలకత్తా నుంచి ప్రభుత్వ స్టీమర్ రిజల్యూట్, అద్దెకు తీసుకున్న 'మద్రాస్' అనే స్టీమర్ బయల్దేరాయి. ఒకరోజు తరువాత 750 మంది ప్రయాణికులతో ఉన్న సర్‌జాన్ లారెన్స్ ఓడ మునిగిపోయి ఉంటుందనే భయాలు అంతటా అలముకున్నాయి. మరోపక్క కలకత్తా వైపు వస్తున్న 'నేపాల్ ' అనే ఓడ పైలట్ కలకత్తాకు మే 27న టెలిగ్రామ్ సందేశం పంపారు. సాగర్ ద్వీప్ సమీపంలో అనేక చిన్నా పెద్ద ఓడల శకలాలు గమనించినట్టు తెలిపారు. నేపాల్ ఓడలో ఉన్నవారు ఓ టోయింగ్ షిప్‌కు సంబంధించిన సరంగును రక్షించారు. ఆ సరంగు పేరు అబ్దుల్ లతీఫ్. ఆ రోజున జరిగిన విధ్వంసానికి సంబంధించి ప్రభుత్వ కమిటీకి వివరాలు అందించిన ప్రత్యక్ష సాక్షి ఆయనే. కానీ ఆయన ఆ వివరాలను ఇవ్వకముందే ఇంగ్లీష్ మ్యాన్ వార్తా పత్రిక ఆ సమాచారాన్ని ప్రచురించింది. ఓ ఓడలోని స్తంభాన్ని పట్టుకుని దాదాపు 17 గంటలపాటు అల్లకల్లోలంగా ఉన్న సముద్రంలో గడిపానని, ఆ సమయంలో రెండుగంటలపాటు స్పృహ తప్పిపడిపోయినట్టు, తరువాత 'నేపాల్' ఓడ తనను రక్షించి కలకత్తాకు తీసుకువచ్చినట్టు లతీఫ్ చెప్పారు. ప్రయాణికుల వివరాలేవీ? ఓడ మునిగిపోవడం తీవ్ర ప్రభావం చూపడంతో, ఆ విషయాన్ని ఇంగ్లీషు, బెంగాలీ పత్రికలు ప్రతిరోజూ ప్రచురించేవి. తుపానులో చిక్కుకుని మునిగిపోయిన ఓడ ప్రయాణికులలో ఎక్కువమంది భారతీయులే. అయితే వారిలో కొంతమంది బ్రిటిషు పౌరులు కూడా ఉన్నారు. వార్తా పత్రికలలో ప్రచురితమైన కథనాల మేరకు నైపుణ్యం కలిగిన ఓడల కెప్టెన్లు సహా అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. అనేక ఓడలకు, వ్యాపారవేత్తలకు జరిగిన నష్టం నాటి బ్రిటిష్ ప్రభుత్వాన్ని కూడా కుదిపేసింది. కలకత్తా షరీఫ్, నిస్సహాయులైన భారతీయ కుటుంబాలకు ఆర్థిక సాయం అందించే కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. ఆయనకు వైస్రాయ్ అండదండలు కూడా ఉన్నాయి. ఓడలు మునిగిపోవడంపై ప్రభుత్వం కూడా ఓ కమిటీని ఏర్పాటు చేసింది. మరోపక్క సర్ జాన్ లారెన్స్‌లో ప్రాణాలతో ఎవరైనా ఉన్నారా అనే పరిశోధనలో వార్తా పత్రికలు బిజీ అయిపోయాయి. అయితే హుగ్లీలో కొంతమంది ప్రయాణికుల జాడను 'రైస్ అండ్ రయత్' అనే భారతీయ మ్యాగజైన్ కనిపెట్టింది. కానీ 'ఇంగ్లీష్‌మ్యాన్' న్యూస్ పేపర్ మాత్రం ఆ వివరాలు సరికావని పేర్కొంది. సర్ జాన్ లారెన్స్ ఓడలోని ప్రయాణికుల వివరాలేవీ షిప్పింగ్ కంపెనీ వద్ద లేవని ఇంగ్లీషు పత్రిక రాసింది. భవిష్యత్తులోనైనా ప్రయాణికుల పూర్తి జాబితా లేకుండా ఓడలు ప్రయాణించకుండా చూసుకోవాలని అందులో రాశారు. ప్రపంచంలో అత్యంత తీవ్రమైన తుపానులన్నీ బంగాళాఖాతంలోనే ఎందుకు సంభవిస్తాయి? 5 డిసెంబర్ 2023భారత్‌లో వందేళ్ళ కిందటే తొలి అండర్ వాటర్ మెట్రో రైలు మార్గాన్ని సర్ జాన్ లారెన్స్ ఓడ నుంచి ఎవరూ ప్రాణాలతో బయటపడలేదని ప్రభుత్వ పత్రాలు, వార్తా పత్రికల కథనాలు పేర్కొనగా, స్వామి వివేకానంద సోదరుడు మహేంద్రనాథ్ దత్ మాత్రం ఆ ఓడ నుంచి ఇద్దరు ప్రయాణికులు ప్రాణాలతో తిరిగొచ్చారని రాశారు. స్వామి వివేకానంద బాల్య మిత్రుడు బ్రహ్మానంద కూడా కొంతమందితో సర్ జాన్ లారెన్స్ ఓడలో ప్రయాణించారు

# దిల్లీలో 52.3 డిగ్రీలు నమోదు, ఈ వేడిని మన శరీరం తట్టుకోగలదా?

ఢిల్లీ: దిల్లీలో 52.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. దీన్ని ప్రభుత్వం ధ్రువీకరిస్తే, భారత్‌లో ఇప్పటివరకు నమోదైన గరిష్ఠ ఉష్ణోగ్రతగా ఇది రికార్డులకు ఎక్కుతుంది. దిల్లీలోని ముంగేశ్‌పూర్ ప్రాంతంలో ఈ స్థాయి ఉష్ణోగ్రత నమోదుకావడంతో ఇండియన్ మెట్రలాజికల్ డిపార్ట్‌మెంట్ (ఐఎండీ) అధికారులు దీనిపై స్పందించారు.



నగరంలోని ఇతర ప్రాంతాల్లో 42.5 నుంచి 49.1 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని, వీటితో పోల్చితే ముంగేశ్‌పూర్ ఉష్ణోగ్రత లెక్కలు భిన్నంగా కనిపిస్తున్నాయని ఐఎండీ పేర్కొంది.

"ఇది సెన్సర్‌లో లోపం కావచ్చు లేదంటే స్థానిక పరిస్థితుల ప్రభావం కావచ్చు. మేం ఈ డేటాపై విశ్లేషణ జరుపుతున్నాం" అని ఐఎండీ ఒక ప్రకటనలో తెలిపింది.

ముంగేశ్‌పూర్ ప్రాంతంలో నమోదైన 52.3 డిగ్రీల ఉష్ణోగ్రతను ధ్రువీకరించడానికి ఒక బృందాన్ని అక్కడికి పంపినట్లు ఐఎండీ అధికారి సోమసేన్ రాయ్ చెప్పారు. సెన్సర్‌లో లోపాలు ఉన్నాయా లేవా అన్నది పక్కనబెట్టినా ఉత్తర, మధ్య భారతంలోని కొన్ని ప్రాంతాలు తీవ్రమైన హీట్‌వేవ్‌తో సతమతం అవుతున్నాయి.

ఈ వారంలో దేశంలోని 37కు పైగా నగర్లా 45 డిగ్రీల కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఎండలు మండిపోతుండటంతో వడదెబ్బ వంటి అనారోగ్యాల బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరికలు జారీ చేశారు. ఇప్పటివరకు ముగ్గురు చనిపోయినట్లు నివేదికలు వచ్చాయి. దిల్లీ నగరంలో నీటి ఎద్దడి ఉన్నందున ఎవరైనా నీటిని వృథా చేస్తున్నట్లు తేలితే జరిమానాలు విధిస్తామని నగర పాలక అధికారులు హెచ్చరించారు. కొన్ని ప్రాంతాల్లో నీటి సరఫరా నిలిచిపోయింది.

పైపులతో కార్లు కడగటం, నీటి ట్యాంకులు నిండిపోతున్న పట్టించుకోకపోవడం వంటి వాటిని నిరోధించేందుకు 200 బృందాలను మోహరిస్తామని జల వనరుల మంత్రి అతిషి ప్రకటించారు. "గత రెండు రోజులుగా వేడి బీభత్సంగా ఉంది. రోజులు గడుస్తున్నకొద్దీ ఇది మరింత దారుణంగా మారింది" అని దిల్లీ నివాసి, బీబీసీ బిజినెస్ ప్రతినిధి అరుణోదయ్ ముఖర్జీ అన్నారు. వేడి కారణంగా సరిగ్గా తినలేకపోతున్నాని, కనీసం బయట నిలబడలేకపోతున్నామని ఏఎన్ఐ వార్తా సంస్థతో దిల్లీకి చెందిన ఒక వ్యక్తి అన్నారు. "గతంలో కూడా ఎండలు ఉండేవి. కానీ, ఈసారి వేడిని తట్టుకోలేకపోతున్నాం" అని ఆయన అన్నారు. వేడికి తాళలేక ప్రజలంతా ఏసీలు, కూలర్లు, ఫ్యాన్ల వాడకం పెంచడంతో నగరంలో విద్యుత్ డిమాండ్ ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరుకుంది. ఎండ కారణంగా ఏసీ లేకుండా పని చేయడం కష్టంగా ఉందని న్యాయమూర్తి చెప్పడంతో ఒక వినియోగదారుల కోర్టు మంగళవారం కేసుల విచారణను నిలిపేసింది. దిల్లీతో సహా భారత్‌లోని అనేక ప్రాంతాల్లో రెడ్ అలర్ట్‌ను జారీ చేశారు. అంటే, ఈ ప్రాంతాల్లో నివసించే ప్రజలు వడదెబ్బ, ఎండకు సంబంధించిన ఇతర అనారోగ్యాల బారిన పడే ప్రమాదం చాలా ఎక్కువ. హీట్‌వేవ్ సమయంలో వైద్యుల వద్దకు ప్రజల రాకపోకలు పెరిగాయని బీబీసీతో దిల్లీకి చెందిన ఫ్యామిలీ డాక్టర్ చంద్రకాంత్ లహరియా చెప్పారు. నిర్మాణ రంగంలో పనిచేసే వలస కూలీలు, దినసరి కార్మికులతో పాటు వృద్ధులపై ఈ అధిక ఉష్ణోగ్రతలు ప్రభావం దారుణంగా ఉంటుందని ఆయన అన్నారు. నిర్మాణ కార్మికులకు వేతనంతో కూడిన మూడు గంటల విరామం ఇవ్వాలని, తాగునీరు అందుబాటులో ఉంచాలని దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ ఆదేశించారు. బస్టాండ్లలో కూడా మంచినీటి కుండలను ఏర్పాటు చేయాలని కోరారు.

రాజస్థాన్ నుంచి వేడి గాలులు రావడమే దిల్లీలో ఉష్ణోగ్రతలు పెరగడానికి కారణమని ఐఎండీ రీజినల్ హెడ్ కుల్దీప్ శ్రీవాస్తవ చెప్పారు. రాజస్థాన్‌లోని చురు, హరియాణాలోని సిర్సా ఏరియాలో 50 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

మంగళవారం వడదెబ్బ కారణంగా రాజస్థాన్‌లోని జైపూర్‌లో ముగ్గురు చనిపోయారు. బిహార్‌లోని షేక్‌పురాలో ఎండ వేడికి తాళలేక పలువురు విద్యార్థులు స్పృహతప్పి పడిపోయారని స్థానిక మీడియా నివేదించింది.

ఐఎండీ చీఫ్ మృత్యుంజయ్ మొహాపాత్ర ప్రకారం, జూన్‌లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువ నమోదయ్యే అవకాశం ఉంది. వాయువ్య భారతంలో నాలుగు నుంచి ఆరు రోజుల వరకు వడగాల్పులు వీచే అవకాశం ఉందని అన్నారు.

భారత్‌లో సాధారణంగా వేసవి కాలమైన మార్చి నుంచి సెప్టెంబర్ వరకు వేడి, ఉక్కపోత వాతావరణం ఉంటుంది.

అయితే, ఈ ఏడాది దేశంలో మరింత తీవ్రంగా, ఎక్కువ కాలం పాటు వడగాల్పులు వీస్తాయని వాతావరణ శాఖ చెప్పింది.

ఈ నెలలో రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల్లో 9 నుంచి 12 రోజుల వరకు హీట్‌వేవ్ కొనసాగిందని, అక్కడ 45–50 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని తెలిపింది. గ్లోబల్ వార్మింగ్ కారణంగా భారత్‌లో తీవ్రమైన హీట్‌వేవ్‌లు తరచుగా మారాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దిల్లీలో పచ్చదనం లేకపోవడం, ట్రాఫిక్, నిర్మాణ రంగం ఈ సమస్యకు అదనంగా తోడయ్యాయని చెప్పింది

మంచు తుఫాను లేదా వడగాడ్పుల్లో చిక్కుకున్నప్పుడు ఈ సాధారణ ఉష్ణోగ్రతను మెయింటెయిన్ చేయడానికి శరీరం సతమతమవుతుంటుంది. బయట వాతావరణంలో వేడి పెరిగిపోతుంటే శరీరంలో 37.5 డిగ్రీల సెల్సియస్ కొనసాగించడానికి లోపల్లోపల యుద్ధం జరుగుతూ ఉంటుంది.

ఫలితంగా, అధిక వేడిని బయటకు విడుదల చేయడం కోసం చర్మంలో ఉన్న రక్తనాళాలు మరిన్ని తెరుచుకుంటాయి. అందుకే మనకు చెమట పడుతుంది. చెమట పడుతున్నకొద్దీ శరీరంలో వేడి తగ్గుతుంటుంది. వాజ్‌పేయికి ఇచ్చిన మాట తప్పామని నవాజ్ షరీఫ్ ఎందుకు అన్నారు?

బయట ఉష్ణోగ్రతలు పెరుగుతున్నకొద్దీ శరీరంపై ఒత్తిడి పెరుగుతూ ఉంటుంది. రక్తనాళాలు ఎక్కువగా తెరుచుకుంటూ ఉంటే రక్తపోటు (బీపీ) తగ్గుతుంటుంది. దీనివల్ల గుండెపై భారం పెరుగుతుంది. శరీరానికి కావలసిన రక్తాన్ని సరఫరా చేయడానికి గుండె వేగం పెరుగుతుంది. దీంతో చిన్నచిన్న సమస్యలు మొదలవుతాయి. చెమట పొక్కులు రావడం, కాళ్ల వాపులాంటివి ఏర్పడతాయి. రక్తనాళాల్లోంచి నీరు కూడా విడుదల అవుతుంటుంది కాబట్టి కాళ్లల్లో నీరు చేరి వాచినట్టు ఉంటుంది. రక్తపోటు బాగా తగ్గిపోతే, అవయవాలకు కావలసిన రక్తం చేరుకోదు. హార్ట్ అటాక్ వచ్చే ప్రమాదం ఉంటుంది. మరోపక్క, చెమటలు ఎక్కువగా పట్టడం వలన, శరీరం నుంచి ద్రవాలు, లవణాలు ఎక్కువగా బయటకి వెళిపోతాయి. శరీర సమతౌల్యం దెబ్బతింటుంది. దాంతో పాటు బీపీ బాగా పడిపోతే వడదెబ్బ తగులుతుంది.

వడదెబ్బ లక్షణాలు:

మైకం కమ్మడం

మూర్ఛ రావడం

గందరగోళం

అనారోగ్యం

కండరాలు తిమ్మిరెక్కడం

తలనొప్పిజి

విపరీతమైన చెమట

అలసట, నీరసం

వేసవికాలం ఫొటో సోర్స్,%+జుు ×పీూ+జుూ

%వడదెబ్బ తగిలితే ఏం చేయాలి?

వడదెబ్బ తగిలిన వ్యక్తులు అరగంటలో తేరుకుని, లేచి కూర్చోగలిగితే పెద్ద ప్రమాదం ఉండదు.

ఆరోగ్య నిపుణులు ఇచ్చే సలహాలు:

వడదెబ్బ తగిలిన వ్యక్తిని వెంటనే నీడలోకి లేదా చల్లని ప్రదేశానికి తరలించాలి.

వారిని పడుకోబెట్టి కాళ్లు కాస్త పైకి ఉండేలా చూడాలి.

బాగా నీరు లేదా చల్లని పానీయాలు తాగించాలి.

శరీరాన్ని చల్లబరిచేందుకు నీళ్లు చిలకరించడం లేదా తడిబట్ట/స్పాంజితో తుడవాలి

శరీర ఉష్ణోగ్రతను తగ్గించేందుకు మెడ కింద, చంకల్లో ఐసు ముక్కలు లేదా కోల్డ్ కంప్రెస్ పెట్టడం కూడా మంచిదే.

అయితే, వడదెబ్బ తగిలిన అరగంటలో ఆ వ్యక్తి కోలుకోకపోతే గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంది. కాబట్టి, వెంటనే డాక్టర్ దగ్గరకి తీసుకెళ్లాలి

వడదెబ్బ తగిలినవారికి ఒక్కోసారి చెమటలు పట్టకపోవచ్చు. శరీరం మరీ వేడెక్కిపోతే చెమటలు పట్టవు. అంటే శరీర ఉష్ణోగ్రత 40 డిగ్రీల సెల్సియస్ దాటిపోతే మూర్ఛ రావొచ్చు లేదా స్పృహ కోల్పోవచ్చు. ఆరోగ్యంగా ఉన్నవారికి ఉష్ణోగ్రతలు పెరిగినా వడదెబ్బ తగలకపోవచ్చు. కానీ, వృద్ధులకు, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు, గుండె జబ్బులతో బాధ పడేవారికి వడదెబ్బ తగిలే ప్రమాదం ఎక్కువ. వాతావరణంలో వేడి, శరీరంపై పెంచే ఒత్తిడిని వీరు తట్టుకోలేకపోవచ్చు. డయాబెటిస్ టైప్1, టైప్ 2 ల వల్ల శరీరం వేగంగా నీటిని కోల్పోతుంది. దీర్ఘకాలిక వ్యాధుల కారణంగా రక్తనాళాల్లో మార్పులు వచ్చి చెమట పట్టే సామర్థ్యం తగ్గిపోవచ్చు.

ముందుగా, శరీరంలో ఉష్ణోగ్రత అధికంగా ఉందని, చల్లబరచుకోవడానికి ఏదైనా చేయాలని గ్రహించగలగడం చాలా ముఖ్యం. మనలో చాలామంది దీన్ని గుర్తించరు. సర్దుకుంటుందిలే అనుకుంటాం. అదే పొరపాటు. వేడి చేసిందని తెలియగానే నీరు ఎక్కువగా తాగుతూ, నీడలో ఉంటూ విశ్రాంతి తీసుకోవాలి.

పసి కందులకు, పిల్లలకు కూడా వడదెబ్బ తగిలే అవకాశాలు ఎక్కువే. డెమెంటియా లాంటి మెదడుకు సంబంధించిన వ్యాధులతో బాధపడేవారు శరీర ఉష్ణోగ్రతల్లో మార్పులు గుర్తించలేరు. వీరికి కూడా వడదెబ్బ తగిలే అవకాశాలు అధికంగా ఉంటాయి.

సరైన వసతి లేనివారు, ఇల్లు లేక రోడ్ల మీద ఉండేవారికి వేడి తాకిడి ఎక్కువగా ఉంటుంది. భవనాల పై అంతస్తుల్లో నివసించేవారు చాలా జాగ్రత్తగా ఉండాలి.

కొన్ని మందులు ప్రమాదాన్ని పెంచుతాయా? నిజమే. కానీ, వైద్యుల సలహా తీసుకోకుండా మందులు ఆపేయకూడదు. నీరు ఎక్కువగా తాగుతూ, ఎండకు దూరంగా ఉంటూ జాగ్రత్తగా ఉండాలి.

డైయూరెటిక్స్ అంటే మూత్ర విసర్జన పెంచే మందుల వల్ల శరీరంలోని నీరు అధికంగా బయటకు పోతుంటుంది. ఈ మందులను అధిక రక్తపోటు తగ్గించేందుకు, గుండె జబ్బులను నివారించేందుకు కూడా వాడతారు.

కానీ, వీటి వల్ల డీహైడ్రేషన్ కూడా అవ్వొచ్చు, శరీరంలో లవణాల సమతౌల్యం దెబ్బతినొచ్చు.

రక్తపోటును తగ్గించే యాంటీ హైపర్‌టెన్సివ్ మందుల వలన కూడా సమస్యలు రావొచ్చు. వాతావరణంలో అధిక ఉష్ణోగ్రతలు ఉన్నప్పుడు శరీరంలో బీపీ తగ్గుతుంటుంది. ఈ మందులు బీపీ స్థాయిని మరింత తగ్గించేస్తే ప్రమాదం ముంచుకొస్తుంది.

ఎపిలెప్సీ, పార్కిన్సన్స్‌లకు వాడే మందులు చెమట పట్టకుండా నిరోధించవచ్చు. ఫలితంగా, శరీరం చల్లబడే అవకాశాలు తగ్గిపోతాయి. శరీరం ఎక్కువగా ద్రవాలు, లవణాలను కోల్పోయినప్పుడు లిథియం, స్టాటిన్స్ లాంటి ఇతర ఔషధాలు రక్తంలో సాంద్రతను పెంచి మరిన్ని సమస్యలకు దారి తీయవచ్చు. అయితే, మందు వేసవిలో కన్నా వసంతంలో లేదా గ్రీష్మం ఆరంభంలో వచ్చే అధిక ఉష్ణోగ్రతల కారణంగానే ఎక్కువమంది చనిపోతున్నారని డాటా సూచిస్తోంది.

దీనికి కారణం వాతావరణంలో వచ్చే ఆకస్మిక మార్పులే కావొచ్చు. వేసవి పెరుగుతున్నకొద్దీ ఎండలతో ఎలా వేగాలో మనం నేర్చేసుకుంటాం. గతంలో జరిగిన పరిణమాలను గమనిస్తే వడగాడ్పులు వీచడం ప్రారంభమైన మొదటి 24 గంటల్లో అధిక మరణాలు సంభవించాయని తెలుస్తోంది. మంచు తుఫానులు వచ్చినప్పుడు దీనికి వ్యతిరేకంగా జరుగుతుంది. ఆరంభంలో బాగానే ఉంటుంది. చలి పెరుగుతున్నకొద్దీ ప్రాణాంతకం అవుతుంది.

పగలు, రాత్రి ఉష్ణోగ్రతల్లో మార్పులు

సాధారణంగా పగటి ఉష్ణోగ్రతలే అధికంగా ఉంటాయిగానీ రాత్రి ఉష్ణోగ్రతలు కూడా కీలకమే. ఎందుకంటే శరీరానికి విశ్రాంతి కావాలి. శరీరం ఉష్ణోగ్రతను స్థిరంగా నిలపడానికి పగలనక, రాత్రనక కుస్తీ పడుతుంటే అనారోగ్య సమస్యలు పెరుగుతాయి.

రాత్రయినా ఈ పని నుంచి శరీరానికి విశ్రాంతి కావాలి. ఒక్కటే మార్గం..నీడ పట్టున ఉండాలి, బాగా నీరు తాగాలి. వేసవి సెలవులను ఆహ్లాదంగా గడపాలంటే మన అలవాట్లను కొద్దిగా మార్చుకోవాలి.

10 కి.మీ. మారథాన్ పరిగెత్తాలనిపిస్తే, పగలో, మిట్ట మధ్యాహ్నామో పరిగెత్తడం అవసరమా లేక సాయంత్రం చల్లబడ్డాక పరిగెత్తడమా అనేది మీరే నిర్ణయించుకోవాలి. బాగా నీరు తాగుతూ ఉండాలని గుర్తు పెట్టుకోండి. పాలు, టీ, కాఫీలైనా తాగొచ్చు. కానీ ఆల్కాహాల్ మాత్రం బాగా తగ్గించాలి. ఆల్కాహాల్ శరీరాన్ని డీహైడ్రేట్ చేస్తుందని గుర్తుంచుకోవాలి.

మీ చుట్టూ చల్లగా ఉండేలా చూసుకోండి. బయట ఎండ మండిపోతుంటే ఇంట్లోనే ఉండండి. తలుపులు, కర్టెన్లు వేసుకుని చల్లగా ఉండేలా చూసుకోండి. లేదూ, బయటకి వెళ్లాల్సిందే అనుకుంటే పార్కుకు వెళ్లి చెట్ల కింద నీడ పట్టున కూర్చోండి. కాస్త చల్లగాలి తగిలేలా చూసుకోండి.

# 'ఎన్‌డీఏతో కలిసి ఉండబోతున్నాం, నితీష్‌ను కాంగ్రెస్ తక్కువ అంచనా వేసింది'.. స్పష్టం చేసిన జేడీయూ

పోటీ చేసిన 16 స్థానాలకు గాను 14 స్థానాల్లో ప్రత్యర్థుల కంటే ముందంజలో ఉన్నట్లు ట్రెండ్స్ చూపిస్తున్నాయి. 17 స్థానాల్లో పోటీ చేసిన బీజేపీ 11 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా, మరో మిత్రపక్షం లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) హాజీపూర్‌తో సహా మొత్తం ఐదు స్థానాల్లో ముందంజలో ఉంది. %లోక్‌సభ ఎన్నికల ఫలితాలు నిదానంగా రావడం మొదలయ్యాయి. ఈ సమయంలో ఎన్డీయే ముందుంది. కానీ, భారత కూటమి కూడా ఎన్నికలలో మునుపటి కంటే మెరుగైన స్థితికి చేరుకుంటోంది. ఎన్డీయే 300 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. ఇందులో జేడీయూకి చెందిన 14 సీట్లు ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వ ఏర్పాటులో జేడీయూ కీలక పాత్ర పోషిస్తోంది. కాగా, నితీష్ కుమార్‌ను ఉప ప్రధానమంత్రిని చేసేందుకు ఇండియా అలయన్స్ ఆఫర్ ఇచ్చినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. అంతకుముందు శరద్ పవార్ నితీష్ కుమార్‌తో కూడా మాట్లాడినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. అయితే జేడీయూ మాత్రం ఎన్డీయేలో భాగమేనని స్పష్టం చేసింది. మొదట్లో మహాకూటమి ఏర్పాటులో నితీష్ కుమార్ కీలక పాత్ర పోషించారు. కాంగ్రెస్, ఆర్జేడీ తోసహా ప్రతిపక్ష పార్టీలను ఏకం చేయడానికి సమావేశాలు ప్రారంభించార. కానీ తరువాత అనూహ్యంగా మహాకూటమిని విడిచిపెట్టి ఎన్డీయే కూటమిలో చేరిపోయారు. అంతే కాదు మహాకూటమి నుంచి వైదొలిగిన నితీష్ కుమార్ బీజేపీతో చేతులు కలిపి ఎన్డీయేలో భాగమయ్యారు. ఈ తరుణంలో రాజకీయ దుమారం రేగడానికి కారణం ఇదే. అయితే తాజా మహాకూటమికి నితీష్ కుమార్ వెళ్తారన్న దానికి క్లారిటీ ఇచ్చింది జేడీయూ. మేము మా మునుపటి స్టాండ్‌తో కొనసాగుతాము. నితీష్ కుమార్ నాయకత్వంలో, జెడి(యు) మరోసారి ఎన్‌డిఎకి తన మద్దతును తెలియజేస్తుంది.. మేము ఎన్‌డిఎతో ఉన్నాము, మేము ఎన్‌డిఎతో



కొనసాగుతాము, "అని %జీణ(ఖ%) అధికార ప్రతినిధి %ఖజ% త్యాగి స్పష్టం చేశారు. "మేము %చీణూ%తోనే ఉండబోతున్నాం, సంకీర్ణం అంటే ఏమిటో నితీష్ కుమార్‌కి అర్థమైంది. ప్రతిపక్షాలు నితీష్ కుమార్‌ను తక్కువ అంచనా వేసింది" అని జెడి(యు) నేత నీరజ్ కుమార్ అన్నారు. "మా నాయకుడు ఏ నిర్ణయం తీసుకున్నా మేము అతని చర్యను అనుసరిస్తాము, గౌరవిస్తాము. నితీష్ కుమార్ ఎప్పుడూ బీహార్ ప్రజల కోసం ఆలోచిస్తారని, ఆయన నిర్ణయమే సర్వోన్నతంగా ఉంటుందని అన్నారు